


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 24 జూన్ 2021 సంపుటి : 02 సంచిక :334 పేజీలు : 4 వెల : రూ 3-00


## దిశ యాప్ డౌన్‌లోడ్, వినియోగంపై దృష్టి పెట్టాలి: సీఎం జగన్



అమరావతి: మహిళల భద్రతపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అధికారులతో అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. దిశ యాప్‌పై పూర్తి చైతన్యం కలిగించాలి. యాప్ ఎలా వాడాలన్న దానిపై పూర్తి అవగాహన కలిగించాలి. ఇంటింటికీ వెళ్లి అక్కచెల్లెమ్మల ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేసేలా చూడాలి. గ్రామ సచివాలయాల్లోని మహిళా పోలీసులు, వాలంటీర్లతో అక్క చెల్లెమ్మలకు అవగాహన కలిగించాలి. ముందుగా మహిళా పోలీసులకు, వలంటీర్లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా అక్క చెల్లెమ్మలకు అవగాహన కలిగించాలి. ప్రమాదకర పరిస్థితుల్లో ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలన్న దానిపై అక్క చెల్లెమ్మలకు చెప్పాలి. దీన్ని ఒక డ్రైవ్‌గా తీసుకోవాలి. కాలేజీలు, విద్యాసంస్థల్లో కూడా విద్యార్థినులకు యాప్ వినియోగంపై అవగాహన కలిగించాలి. ఈ చర్యల వల్ల దిశ యాప్ వినియోగం పెరుగుతుంది. అక్క చెల్లెమ్మలను ఆదుకునేలా ఆ మేరకు వెనువెంటనే చర్యలు తీసుకునేలా యంత్రాంగం సిద్ధం కావాలి. దిశ పోలీస్‌స్టేషన్లు, స్థానిక పోలీస్‌స్టేషన్లు సత్వరమే స్పందించేలా వారిని సన్నద్ధం చేయాలి. పోలీస్ స్టేషన్లలో అవసరమైనన్ని పెట్రోలింగ్ వాహనాలను సమకూర్చాలి' అని తెలిపారు. ఈ సమావేశానికి హోంమంత్రి సుచరిత, డీజీపీ గౌతమ్‌సవాంగ్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఎలక్ట్రానిక్ క్లస్టర్స్, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుపై చర్చ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐటీ పాలసీపై బుధవారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్స్, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుపై ఆయన అధికారులతో చర్చించారు. మంచి ఉద్యోగాలు రావడమే ఐటీ పాలసీ ప్రధాన ఉద్దేశమని, హైఎండ్ స్కిల్స్ నేర్పించే కంపెనీలకు పాలసీలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలకు మంచి సామర్థ్యం ఉన్న ఇంటర్నెట్‌ను తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి గ్రామ పంచాయతీలో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. డిసెంబర్‌లోపు సుమారు 4వేల గ్రామాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అ్యధికారులను ఆదేశించారు. ఐటీ రంగంలో అత్యుత్తమ యూనివర్శిటీని విశాఖకు తీసుకురావాలని, అత్యాధునిక టెక్నాలజీ లెర్నింగ్‌కు ఈ వర్శిటీ డెస్టినేషన్ పాయింట్‌గా మారాలని సీఎం జగన్ ఆదేశించారు. భవిష్యత్‌లో విశాఖ నగరం ఐటీకి ప్రధాన కేంద్రంగా మారనుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తిరుపతి, అనంతపురం పట్టణాలలో కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు చేయాలని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసి, అవసరమైన భూములను గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఏర్పాటయ్యే కంపెనీలకు ప్రతి ఏడాది ఇన్సెంటివ్‌లు చెల్లిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. వర్క్ ఫ్రమ్ హోమ్ కాన్సెప్ట్‌ను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి ఐటీ, పరిశ్రమల మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, ఇంధనశాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ గిరిజా శంకర్, వైఎస్ఆర్ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్స్(ఈఎంసీ) సీఈఓ ఎం.నందకిషోర్, తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.


## దిశ యాప్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం: హోంమంత్రి సుచరిత



తాడేపల్లి: మహిళల భద్రత కోసం మరింత పకడ్బందీగా వ్యవహరించాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించినట్లు రాష్ట్ర హోంమంత్రి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. మహిళల భద్రతపై సీఎం జగన్ అత్యున్నత స్థాయి సమావేశం అనంతరం సుచరిత మీడియాతో మాట్లాడారు. దిశ యాప్ వినియోగంపై స్పెషల్ డ్రైవ్ పెట్టాలని సీఎం ఆదేశించారని పేర్కొన్నారు.ప్రతి ఇంటిలోని మహిళలకు ఈ యాప్ పై అవగాహన వచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. దీనిలో వలంటీర్లు, మహిళా పోలీసులను వినియోగించుకోవాలని సూచించారు. కాలేజీలు, స్కూళ్లు తెరిచిన తర్వాత విద్యార్థినులకు దిశా యాప్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. పెట్రోలింగ్ వాహనాలను, సీసీ కెమెరాలను అవసరమైన చోట పెంచాలని సీఎం ఆదేశించారని పేర్కొన్నారు.సీతానగరం ఘటనలో అనుమానితులను గుర్తించామని... త్వరలోనే మీడియా ముందు ప్రవేశపెడతామని తెలిపారు. నిర్మానుష్యప్రాంతంలో జరగడంతో అనుమానితులను గుర్తించడం కష్టంగా మారింది. అయినా బాధితురాలి సహకారంతో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారని వెల్లడించారు.

## రాజారెడ్డి రాజ్యాంగానికి మరో మూడేళ్లే వ్యాలిడిటీ: చంద్రబాబు

అమరావతి: వైసీపీ పాలనలో రాజ్యాంగం, చట్టం అడుగడుగునా దుర్వినియోగం అవుతున్నాయని టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు విమర్శించారు. అచ్చెన్నాయుడు కుటుంబసభ్యులపై పోలీసులు బైండోవర్ కేసులను నమోదు చేయడాన్ని



ఖండిస్తున్నామన్నారు. దేశంలో కరోనా కేసులు తగ్గినా ఏపీలో ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు తగ్గడం లేదని వ్యాఖ్యానించారు. అక్రమ కేసులకు రౌడీ షీట్లకు భయపడే నాయకులు టీడీపీలో లేరన్నారు. రాజారెడ్డి రాజ్యాంగానికి మరో మూడేళ్లే వ్యాలిడిటీ అని అన్నారు. అధికారం ఉంది కదా అని జగన్ రెడ్డి అరాచకంగా వ్యవహరిస్తే ముందు రోజుల్లో మూడింతలు మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. హరివరప్రసాద్, సురేష్, కృష్ణమూర్తిపై పోలీసులు పెట్టిన అక్రమ రౌడీషీట్ వెంటనే ఎత్తి వేయాలని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు.

## రికార్డును రక్తికట్టించారు కానీ మరుసటి రోజే వ్యాక్సినేషన్‌లో భారీ కోత : చిదంబరం

న్యూఢిల్లీ : 18 ఏండ్లు పైబడిన వారికి ఉచిత వ్యాక్సినేషన్ ప్రారంభమైన మరుసటి రోజే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వ్యాక్సిన్ డోసుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని కాంగ్రెస్ ఎంపీలు పీ చిదంబరం, జైరాం రమేష్ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆయా



రాష్ట్రాల్లో సోమవారం నుంచి మంగళవారానికే వ్యాక్సినేషన్ నెంబర్లు దారుణంగా పతనమయ్యాయని విస్మయం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్ అత్యధికంగా సోమవారం మొదటి రోజున 16,91,967 వ్యాక్సిన్ డోసులు ఇవ్వగా మరుసటి రోజు (జూన్ 22) కేవలం 4825 మందికే వ్యాక్సినేషన్ చేపట్టారని ఇది ప్రచార తంతుగా మిగిలిపోయిందని చిదంబరం ఆరోపించారు.బీజేపీ పాలిత కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లోన ఇదే తంతు సాగిందని అన్నారు. సోమవారం రికార్డు వ్యాక్సినేషన్ కసరత్తును బాగానే రక్తికట్టించారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మరుసటి రోజే వ్యాక్సిన్ డోసుల్లో భారీ కోత విధించారని రికార్డు కోసం బాగా శ్రమించారని మోదీ సర్కార్‌ను ఉద్దేశించి చిదంబరం చురకలు వేశారు. ఇక మధ్యప్రదేశ్‌లో సోమవారం 16 లక్షలకు పైగా వ్యాక్సిన్ డోసులు వేయగా మరుసటి రోజు కేవలం నాలుగు వేలకు పరిమితం చేశారని, ఎవరిని మోసగించడానికి ఇలా చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ కేంద్ర ప్రభుత్వ వ్యాక్సినేషన్ తీరును దుయ్యబట్టారు.

## మెగాస్టార్ చిరంజీవి ట్వీట్‌కు స్పందించిన సీఎం జగన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టినందుకుగాను మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రశంసలు జల్లు కురిపించిన విషయం తెలిసిందే. చిరంజీవి ట్వీట్‌పై సీఎం జగన్ ట్విటర్‌లో స్పందించారు. ఏపీ ప్రభుత్వం తరపున చిరంజీవికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క రోజే రికార్డు స్థాయిలో వ్యాక్సినేషన్ జరగడానికి ప్రభుత్వ యంత్రాంగం సమష్టి కృషి ఎంతగానో ఉందని పేర్కొన్నారు.గ్రామ వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్యులు, మండల, జిల్లా అధికారులు, జాయింట్ కలెక్టర్లు, కలెక్టర్లు అందరి సహకారంతో ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్ విజయవంతమైందని సీఎం జగన్ తెలిపారు. కోవిడ్ నియంత్రణ చర్యల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం జూన్ 20 న ఒక్కరోజే 13 లక్షల మందికి పైగా వ్యాక్సిన్ అందించింది. వాస్తవానికి ఒక్క రోజు 8 లక్షల మంది వ్యాక్సిన్ వేయాలని లక్ష్యాన్ని ముందుగా నిర్దేశించుకున్నారు. దాన్ని అధిగమిస్తూ.. ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 13.72 లక్షల మందికి వ్యాక్సిన్ వేశారు.



## జగన్ కేసులపై హైకోర్టులో విచారణ





అమరావతి: ఏపీ సీఎం జగన్‌పై నమోదైన 11 కేసుల్లో ప్రాసిక్యూషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవడంపై సుమోటోగా తీసుకున్న హైకోర్టు బుధవారం విచారణ ప్రారంభించింది. ప్రస్తుతం అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తున్నారు. క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను సుమోటోగా హైకోర్టు తీసుకోవడం దేశంలోనే అరుదైనదని ఏజీ అన్నారు. అనంతపురం, గుంటూరు జిల్లాల్లో ముఖ్యమంత్రి జగన్‌పై నమోదైన 11 కేసుల్లో ప్రాసిక్యూషన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఫిర్యాదు దారుడి అనుమతి లేకుండానే కేసులను చట్ట విరుద్ధంగా ఉపసంహరించుకున్నారని హైకోర్టుకు ఫిర్యాదులొచ్చాయి. ఈ ఫిర్యాదులను పరిశీలించి కమిటీ నిదేదిక సమర్పించింది. కమిటీ నివేదికతో సుమోటోగా న్యాయస్థానం విచారణ చేపట్టింది. 11 కేసుల ఎత్తివేత నిబంధనల ప్రకారమే జరిగిందా?.. ఇందులో లోటుపాట్లు ఉన్నాయా? అనే విషయాన్ని హైకోర్టు తేల్చనుంది. ఒక వేళ కేసుల ఎత్తివేత వ్యవహారాన్ని పునఃసమీక్షించాలని న్యాయస్థానం భావిస్తే అది పెద్ద సంచలనమే అవుతుందని న్యాయనిపుణులు చెబుతున్నారు. అవినీతి, అక్రమాస్తుల కేసులు కాకుండా... జగన్‌పై రాష్ట్రవ్యాప్తంగా అనేక కేసులు నమోదయ్యాయి. ఉదాహరణకు... విపక్షంలో ఉండగా కృష్ణా జిల్లా నందిగామలో రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన జగన్ అప్పట్లో పోలీసు ఆంక్షలను ఉల్లంఘించారు. ఆస్పత్రిలోకి దూసుకెళ్లి... డాక్టర్ల చేతిలోని పత్రాలను లాక్కున్నారు. అప్పటి కలెక్టర్ అహ్మద్‌బాబును దుర్భాషలాడినట్లు జగన్‌పై కేసు నమోదైంది. జగన్ ముఖ్యమంత్రి కాగానే... ఆ కేసును ఎత్తివేశారు. టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే సామినేని ఉదయభానులతో సహా దాదాపు అన్ని జిల్లాల్లో అనేక మంది అధికారపార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఉన్న కేసులను ఉపసంహరింపచేశారు.ఇందులో కొన్నింటిని జీవోలు జారీ చేసి 'క్లోజ్' చేయగా... మరికొన్నింటిని స్థానిక పోలీసు అధికారులే (ఎస్‌హెచ్‌వో) మూసివేశారు. జగన్‌పై నమోదైన పలు కేసుల్లో దిగువ కోర్టులు కేసు మెరిట్‌ను పరిశీలించకుండా, సరైన విధివిధానాలను పాటించకుండా 'క్లోజ్' చేసినట్లు హైకోర్టుకు ఫిర్యాదులు వచ్చాయి. ఇలా దిగువ కోర్టులపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించడానికి హైకోర్టులో ఒక ఉన్నతస్థాయి కమిటీ ఉంటుంది.

## దేశంలో 3కోట్లు దాటిన కరోనా కేసులు

న్యూఢిల్లీ : దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరిగాయి. నిన్న రోజువారీ కేసులు 42వేలకు చేరగా.. మళ్లీ పెరిగాయి. గడిచిన 24 గంటల్లో 50,848 కరోనా కేసులు రికార్డయ్యాయని కేంద్ర కుటుంబ, ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో దేశంలో కరోనా కేసులు మూడు కోట్ల మార్క్‌ను దాటాయి. తాజాగా.. 68,817 మంది బాధితులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. మరో వైపు యాక్టివ్ కేసుల సంఖ్య దిగి వస్తున్నది. 82 రోజుల కనిష్ఠానికి చేరాయని, ప్రస్తుతం 6.43లక్షలకు చేరాయని ఆరోగ్యశాఖ పేర్కొంది. మరో వైపు కొత్తగా 1,358 మంది వైరస్ బారినపడి ప్రాణాలు వదిలారు. తాజాగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 3,00,28,709కు చేరింది. ఇప్పటి వరకు 2,89,94,855 మంది బాధితులు కోలుకు న్నారు. వైరస్ బారినపడి మొత్తం 3,90,660 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం దేశంలో 6,43,194 యాక్టివ్ కేసులున్నాయని ఆరోగ్యశాఖ వివరించింది. జాతీయ రికవరీ రేటు 96.56 శాతానికి పెరిగిందని, రోజువారీ పాజిటివిటీ రేటు 2.67శాతానికి పడిపోయిందని తెలిపింది.



# సంపాదకీయం

**గురువారం 24 జూన్ 2021**

## తెలుగు రాష్ట్రాల మధ్య జలజగడాలు

ముఖ్యమంత్రి కేసీఆర్ పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై సీరియస్ అయ్యారనేది వార్త. మంత్రివర్గ సమావేశంలో రాజకీయ అజెండా లో బాగంగా ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కేసీఆర్ ఏ పని చేసినా దానికో అర్థము, పరమార్థమూ ఉంటుంది. తాను నిజంగా చేయాలనుకున్న పనులను ఎవరికీ చెప్పకుండానే చేసుకుంటూ పోతుంటారు. అందరూ ఫాలో కావాల్సిందే. జగన్ మోహన్ రెడ్డితో మనకు వైరముందని ప్రత్యేకించి పదిమందికి తెలిసే మంత్రివర్గ సమావేశంలో ప్రస్తావించడమే విశేషం. ఇది కచ్చితంగా బహిరంగంగా ప్రచారం కావాలనేదే కేసీఆర్ ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అన్యాయం చేస్తోందంటూ కేటీఆర్ ధ్వజమెత్తుతున్నారు. మంత్రులూ విమర్శలు గుప్పిస్తున్నారు. పైపెచ్చు ఈ మధ్యనే ఈటల రాజేందర్ కమలం పార్టీలో చేరిపోయారు. అయినా ఆయా అంశాలను తన రాజకీయ అజెండాలో పెట్టుకుని మంత్రులతో చర్చించలేదు. అంటే బీజేపీపై రాజకీయ విమర్శలకు తాను పెద్దగా ప్రాధాన్యం ఇవ్వడం లేదనే చెప్పాలి. అంతర్గత కోణంలో బీజేపీని రాష్ట్రంలో ఇరుకున పెట్టే కొత్త అజెండా తో కేసీఆర్ కదులుతున్నారు. ఏపీ సీఎం పైన మాత్రమే మంత్రులతో మాట్లాడారు. అది కచ్చితంగా చర్చనీయాంశమే. సీఎం సీరియస్ గా ఉన్నారంటే మంత్రులు, టీఆర్ఎస్ నాయకులు చెలరేగి పోతారు. కచ్చితంగా కేసీఆర్ కు కావాల్సింది అదే. అందుకే సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రాతో విభేదాల వల్ల తెలంగాణకు వచ్చే నష్టమేమీ లేదు. ఎంతోకొంత టీఆర్ఎస్ కు రాజకీయ ప్రయోజనమే తప్ప.కేసీఆర్ మాట్లాడే మాటలను ప్రస్తుతమున్న రాజకీయ వాతావరణంతో పోల్చి చూస్తున్నారు విశ్లేషకులు. ఒకవైపు బీజేపీ పెరుగుతోంది. మరోవైపు కాంగ్రెసు పూర్తిగా బలహీన పడలేదు. రెండు పార్టీలను తెలంగాణలో ఇరుకున పెట్టాలంటే అంతర్రాష్ట్ర అజెండాను తలకెత్తుకోవడమే మార్గాంతరం. బీజేపీ, కాంగ్రెసులు ఏపీతో తగాదాలపై టీఆర్ఎస్ తరహాలో మాట్లాడలేవు. జాతీయ పార్టీలుగా వాటికి కొన్ని బాధ్యతలు, పరిధులు, పరిమితులు ఉంటాయి. అందులోనూ నీటిపై దోపిడీ చేస్తున్నారనే అంశం సంక్లిష్టమైన రాజకీయ అంశం. అటు తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వంటి అన్ని రాష్ట్రాలతో ముడి పడి ఉంటుంది. ఇప్పుడు కేసీఆర్ కాంగ్రెసు, బీజేపీలను కూడా గోదాలోకి లాగుతున్నారు. నిజానికి ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో కేసీఆర్ కు పెద్దగా విభేదాలేమీ లేవు. శాసనసభ ఎన్నికల్లో మిత్ర పక్షంగా బలంగా సహకరించారు. నీటి ప్రాజెక్టులు కూడా ఎప్పట్నుంచో కొనసాగుతున్నవే. ఒకానొక దశలో గోదావరి ? కృష్ణా నదులను అనుసంధానం చేయాలనేంతగా ముఖ్యమంత్రులిద్దరూ చర్చించారు. రెండు రాష్ట్రాలకు ఆర్థిక భారమే కాకుండా రాజకీయంగా కూడా నష్టం జరుగుతుందని ఆ ప్రతిపాదనలను పక్కన పెట్టేశారు. ఇప్పుడు నీళ్ల ప్రస్తావనతో జగన్ మోహన్ రెడ్డి కంటే బీజేపీనే టార్గెట్ చేస్తున్నట్లు చెప్పవచ్చు. ఎంపీలు, ఎమ్మెల్యేలతో అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేస్తామని చెబుతున్నారంటే తన కోటలోకి దూసుకువస్తున్న కమలం పార్టీకి హస్తినలోనే ,చెక్ పెట్టాలనే ఎత్తుగడ సుస్పష్టం.తెలంగాణలో వైసీపీ చాప చుట్టేసింది. పక్క రాష్ట్రంతో సయోధ్య కోరుకుంటున్నాం. అందుకే అక్కడ పార్టీ రాజకీయ కార్యకలాపాలు ఉండవని వైసీపీ అగ్ర నాయకులు ప్రకటించారు. కానీ షర్మిల రూపంలో మరో కొత్త కుంపటిని తన తలపై తెచ్చి పెట్టారనేది కేసీఆర్ అనుమానం. నిజానికి షర్మిల పార్టీకి రాజకీయంగా తెలంగాణలో పెద్దగా స్టేక్స్ లేవు. రెండు మూడు శాతం ఓట్లు తెచ్చుకుంటే గొప్ప విషయమే అనేది రాజకీయ పరిశీలకుల అంచనా. ఆ ఓట్లు కూడా అధికార పార్టీ ఖాతానుంచే కొల్లగొట్టవచ్చనేది టీఆర్ఎస్ సందేహం. క్రిస్టియన్, మైనారిటీ వర్గాలలో మెజారిటీ ఓటింగు టీఆర్ఎస్ కు మద్దతుగా నిలుస్తోంది. షర్మిల సైతం అదే వర్గాల ఓట్లపై ఆశలు పెట్టుకున్నారు. తెలంగాణ వైఎస్సార్ పార్టీగా తల్లి, అన్న అనుమతితోనే షర్మిల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించారు. అందువల్ల ఈ పార్టీకి జగన్ మోహన్ రెడ్డి మద్దతు ఉందని టీఆర్ఎస్ బలంగా విశ్వసిస్తోంది. షర్మిల కు ఆంధ్రాలో రాజకీయంగా పదవులు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ కాదని తెలంగాణలో పార్టీ పెట్టించడమేమిటని టీఆర్ఎస్ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. కేసీఆర్ గుస్సా వెనక ఈ కోణం కూడా దాగి ఉండవచ్చు.జల వనరుల పంపకాలు, ఎత్తిపోతల పథకాల వంటి విషయాలు రెండు రాష్ట్రాల మధ్య అంత తొందరగా తెమిలిపోయే విషయాలు కాదు. ఆ వివాదాలు అలా సాగుతూనే ఉంటాయి. రెండు రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలకు ఎన్నికల సందర్భాల్లో ప్రయోజనం కలిగిస్తూనే ఉంటాయి. తర్వాత సద్దుమణుగుతుంటాయి. తమ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నట్లు రాజకీయ పోరాటం సాగిస్తున్నట్లు ఇరు ప్రాంతాల ప్రజలను నాయకులు నమ్మిస్తూ ఉంటారు. పరిష్కారం కాని సమస్యలపై కేంద్రాన్ని, జాతీయ పార్టీలను నిలదీస్తూనే ఉంటారు. నిజానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తక్షణం పరిష్కరించుకునే అంశాలు అనేకం ముంగిట్లో ఉన్నాయి. వాటిపై మాత్రం దృష్టి పెట్టడం లేదు. ఏపీ , తెలంగాణ సీఎంలు కలిసి కూర్చుని పదో షెడ్యూల్ లోని ఆస్తుల విభజన ప్రక్రియను సాధ్యమైనంత సామరస్యంగా పరిష్కరించుకోవచ్చు. దీనిలో కేంద్రం పాత్ర అవసరం లేదు. విభజన పూర్తయితే రెండు రాష్ట్రాలకు సొంత ఆస్తులు ఏర్పడతాయి. కానీ దానివల్ల పెద్దగా రాజకీయ ప్రయోజనం ఉండదు. అందుకే సీరియస్ గా దృష్టి పెట్టడం లేదు. ప్రజల భావోద్వేగాలు, జాతీయ పార్టీలకు ఇబ్బందులు పెట్టే విషయాల్లోనే శ్రద్ధ కనబరుస్తారు. ఆ దిశలో కేసీఆర్ అప్పుడప్పుడు చేసే ప్రకటనలు, చర్యలు కొంతకాలం ఉద్రిక్తతలు సృష్టిస్తూ ఉంటాయి.

## విశాఖలో అడ్డూ, అదుపు లేకుండా భూ దందా

విశాఖపట్టణం, జూన్ 23, (న్యూస్ పల్స్)విశాఖ బ్రిటిష్ వారి కాలంలో జిల్లాగా ఏర్పడింది. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ప్రాంతమిది. తరువాత కాలంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు విశాఖ నుంచే ఏర్పడ్డాయి. అంటే ఒకపుడు ఉత్తరాంధ్రా అంతా విశాఖ జిల్లాగానే ఉండేదన్న మాట. ఇక విశాఖ విభజన ఏపీలో ఇప్పటికీ పెద్ద జిల్లావే. విశాఖలో మొదటి నుంచి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. అలాగే పారిశ్రామిక విస్తరణ జరిగిన తరువాత అనేక ఇతర పరిశ్రమలు కూడా వచ్చాయి. ఇక విశాఖలో నలభయేళ్ల క్రితం వరకూ జనాభా గట్టిగా అయిదారు లక్షలు మాత్రమే. కార్పోరేషన్ గా ఏర్పడింది కూడా ఆనాడే.విశాఖలో ప్రభుత్వ భూములకు కొదవ లేదు అన్న మాట కొన్ని దశాబ్దాల క్రితం ఉండేది. ఏ పరిశ్రమ పెట్టాలన్నా విశాఖ అనుకూలం అనడానికి కూడా విస్తారంగా భూములు, నీరు ఉండడమే కారణం. రెవిన్యూ రికార్డుల లెక్క ప్రకారం చూస్తే వేలాది భూములు విశాఖ నిండా ఉన్నాయని చెబుతారు. అలాంటి విశాఖలో పాతికేళ్ళ నుంచే భూములు మెల్లగా తగ్గిపోవడం మొదలయ్యాయి. విశాఖ కూడా ఆ సమయం ఉంచే అభివృద్ధిలో పరుగులు తీస్తూ సాగుతోంది. దాంతో భవిష్యత్తుని నాడే చూసిన జాగ్రత్తపరులు హిరణ్యాక్షుడి తరహాలో విశాఖ భూములను చాప చుట్టేసారు అన్న ఆరోపణలు ఉన్నాయి.విశాఖలో రాజకీయ పరిణామాలు కూడా మూడు దశాబ్దాల నుంచి మారిపోయాయి. స్థానికులు కాకుండా ఇతర ప్రాంతాల వారు రావడంతో వారికి ఉన్న ముందు చూపుతో పాటు, వ్యాపార ఆలోచనలు కలగలిపి విశాఖ భూములకు రెక్కలు వచ్చేలా చేశాయని చెబుతారు. ఇక గత రెండు దశాబ్దాలుగా చూసుకుంటే విశాఖ జిల్లాలో భూ కబ్జాలకు గురి కాని ప్రాంతం లేదనే చెబుతారు. దీని మీద వారూ వీరూ అన్న తేడా లేకుండా ఎవరికి పలుకుబడి ఉంటే వారే పెత్తందార్లు అయిపోయారు అన్నది కూడా ఉంది. దాంతో విశాఖలో ప్రభుత్వ భూములన్నీ కూడా హాంఫట్ అన్నట్లుగా మాయం అయిపోయాయి.ఇక తెలుగుదేశం గత అయిదేళ్ల పాలనలో విశాఖలో పెద్ద ఎత్తున భూ దందా సాగిందన్న ఆరోపణలు ఉన్నాయి. సాక్షాత్తూ చంద్రబాబు మంత్రివర్గ సహచరుడు అయ్యన్నపాత్రుడే విశాఖలో పెద్ద ఎత్తున భూములు

కబ్జా అయ్యాయని సంచలన అరోపణలు చేశారు. ఇక విపక్షాలు అన్నీ కలసి ఆందోళను చేసిన మీదట చంద్రబాబు సర్కార్ సిట్ ని ఏర్పాటు చేసి దర్యాప్తు జరిపించింది. ఆ నివేదిక బయటపెట్టకుండానే బాబు గద్దె దిగారు, ఇపుడు వైసీపీ సర్కార్ కొత్తగా సిట్ ని ఏర్పాటు చేసింది. దీని నివేదిక ఇంకా రాలేదు కానీ విశాఖలో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని మంత్రులు అవంతి శ్రీనివాసరావు, కన్నబాబు చెబుతున్నారు. ఇక నాడు భూకబ్జా జరిగిందని ఒప్పుకున్న టీడీపీ ఇపుడు ప్లేట్ ఫిరాయించడమేంటి అని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా విశాఖలో భూములు పెద్దల చేతిలో ఉన్నాయని మేధావులు అంటున్నారు. విశాఖ బాగుపడాలంటే ఆ భూములు వెనక్కి తీసుకురావాలని కూడా వారు కోరుతున్నారు. ఈ విషయంలో కేవలం టీడీపీ నేతలు మాత్రమే కాదు అన్ని పార్టీల వారు ఉన్నారని కూడా అంటున్నారు. మరి రాజకీయాలకు అతీతంగా భూ దందాల పైన ఆపరేషన్ చేయగల సత్తా అధికార పార్టీకి ఉందా అన్నదే పెద్ద సందేహం.

## ఏపీలో కులాల రచ్చ


కాకినాడ, జూన్ 23, (న్యూస్ పల్స్)ఏపీ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. మొన్నటి వరకు పార్టీ మధ్య ఉన్న ఫైట్ కాస్తా ఇప్పుడు కులాల మధ్యకు చేరింది. ప్రస్తుతం అగ్రకులాల మధ్య చిచ్చు రాజుకుంది. ముఖ్యంగా క్షత్రియ కులానికి చెందిన నేతలు పార్టీల వారీగా వర్గపోరుకు దిగుతున్నారు. వారికులానికి చెందిన నేతలపై వారే స్వయంగా విమర్శలు చేస్తున్నారు. దీంతో వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.ఇక టీడీపీ మాజీ ఎంపీ అయిన అశోక్ గజపతిరాజుపై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా నిన్న క్షత్రియ సామాజికవర్గం ఓ ప్రకటన ఇచ్చింది. దీంట్లో గజపతిరాజుపై వైసీపీకి చెందిన రాజ్యసభ ఎంపీలు కావాలని అసభ్య భాషతో విమర్శలు చేశారని మండిపడ్డారు.దీన్ని తాము ఖండిస్తున్నట్టు చెప్పారు. కాగా ఈ ప్రకటన చూస్తుంటే వైసీపీకి కౌంటర్ గానే ఉన్నట్టు తెలుస్తోంది. అయితే దీనిపై వైసీపీలోని క్షత్రియ వర్గానికి చెందిన మంత్రి రంగనాథరాజు రీ కౌంటర్ ఇచ్చేశారు. వైసీపీపై క్షత్రియుల పేరుతో వచ్చిన ప్రకటన ఎవరిదో కూడా తెలియకుండా ఉందని, అసలు అది నిజమైన క్షత్రియులు పంపింది కాదని చెప్పారు. దీంతో ఇటు టీడీపీ అటు వైసీపీ మధ్య కులాల చిచ్చు రగులుకుంది.ముద్రగడ లేఖఏపీ సి.ఎం.జగన్ కు కాపు ఉద్యమనేత ముద్రగడ లేఖ రాశారు. అశోక్ గజపతిరాజుపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై జగన్‌కు ముద్రగడ లేఖ రాశారు. అశోక్ గజపతిరాజుని జైలుకు పంపుతామని ఎం.పి విజయయిరెడ్డి అనడం బాధాకరమని.. అశోక్ గజపతిరాజును అవమానించద్దని పార్టీ నాయకులకు జగన్ ఆదేశాలు ఇవ్వాలని లేఖలో కోరారు ముద్రగడ. ఉభయ తెలుగు రాష్ట్రాల క్షత్రియులు చేసిన ప్రకటనను సీరియస్ గా తీసుకుని? పరిశీలించుకోవాలని.. లేఖలో పేర్కొన్నారు.

రాజ్యాలు పోయినా అశోక్ గజపతిరాజు కుటుంబాన్ని అందరూ గౌరవిస్తారని.. అశోక్ గజపతిరాజు కటుంబం వేల ఎకరాలు ధారాదత్తం చేసి ట్రస్ట్ లు ఏర్పాటు చేశారని లేఖలో ముద్రగడ తెలిపారు.అశోక్ గజపతిరాజుపై అసభ్యంగా మాట్లడకుండా వైసీపీ నాయకులను కట్టడి చేయాలని కోరారు. కాగా.. మాన్సస్ ట్రస్ట్ లో వందల ఎకరాలు కాజేసిన చేసిన పెద్ద దొంగ అశోక్ గజపతిరాజు అని.. అశోక్ గజపతిరాజుపై గతంలో ఫోర్జరీ కేసు కూడా ఉందని ఇటీవలే విజయసాయిరెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. అశోక్ గజపతిరాజు జైలుకి వెళ్లడం ఖాయమని.. మాన్సస్ ట్రస్ట్ తీర్పుపై అప్పీల్ కు వెళ్తామన్నారు

## ప్రైవేట్ సంస్థకు సీనరేజ్ వసూళ్లు

గుంటూరు, జూన్ 23, (న్యూస్ పల్స్)వేల కోట్లలో లీజులు ఇస్తున్న శాఖకు నామమాత్రపు సీనరేజ్ వసూలు చేయడం మాత్రం బరువైపోతోందట. అందుకే ఈ బాధ్యతలను ప్రయివేటుకు అప్పగిస్తారట! వసూళ్లు చేసిపెట్టే సంస్థలకు కమిషన్ రూపంలో ఆదాయాన్ని సమకూర్చాలని సర్కారు యోచిస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు గనుల శాఖ తెరపైకి తీసుకువచ్చింది. ఇక ఖనిజాలను తీసుకువెళ్లే వాహనాలు బరువు చెక్‌చేసుకునే వేయింగ్ మిషన్లను కూడా ప్రయివేటుకు కట్టబెట్టాలని దాదాపుగా నిర్ణయించింది.కొద్ది రోజుల క్రితం జరిగిన సమావేశంలో ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా 6388 గనులను లీజుకు ఇచ్చారు. ఇప్పటివరకు వీటిపై అధికారం మైనింగ్ శాఖకే ఉంది. అయితే ఖనిజ రవాణా, సీనరేజ్‌లను వసూలు చేయడం శాఖలోని సిబ్బందికి కష్టంగా మారుతున్నట్లు ఆ శాఖ చెబుతోంది. సరైన దృష్టి సారించకపోవడం వల్ల ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్నట్లు చెబుతున్నారు. అందుకే జిల్లాను ఒక యూనిట్‌గా గుర్తించి అక్కడ సీనరేజ్ వసూళ్ల బాధ్యతలను ప్రయివేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించారు. దీనికి థర్డ్ పార్టీ అని ఒక ముద్దు పేరు కూడా పెట్టనున్నారు. ఇలా ప్రయివేటుకు వసూళ్ల బాధ్యత అప్పగించడం వల్ల 35 నుంచి 40 శాతం అదనపు ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం సీనరేజ్ ద్వారా గత మూడేళ్లలో సగటున రూ.1,261 కోట్లు ఆదాయం వస్తుండగా, ప్రయివేటుకు అప్పగించడం ద్వారా రూ.1,765 కోట్లు వస్తుందని అధికారులు అరచనా వేస్తున్నారు. అయితే 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.1643 కోట్లు వసూలైన విషయం గమనిస్తే ఇది ప్రయివేటుకి ఇచ్చిన తరువాత వచ్చే అంచనా ఆదాయంకన్నా 122 కోట్లు మాత్రమే తక్కువ.గనుల తవ్వకాల అనంతరం ఖనిజాన్ని రవాణా చేసే సమయంలో భారీగా అక్రమాలు జరుగుతున్నట్లు చాలాకాలంగా ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. దీనిని గుర్తించడంలో, అరికట్టడంలో ఆ శాఖ సిబ్బంది విఫలమవుతున్నారు. అయితే ఇది నిర్లక్ష్యం కాదని, ఒత్తిడి వల్లనే అని చెబుతున్న అధికారులు తరలింపు సమయంలో వాటి బరువును తూచేందుకు గనులకు సమీపంలోనే వేబ్రిడ్జిలను ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తోంది. అయితే ఇవి కూడా ప్రయివేటు రంగం ద్వారానే ఏర్పాటుచేయాలని భావిస్తుండడం విశేషం. వేబ్రిడ్జిల వద్ద, క్వారీల వద్ద సిసి కెమేరాలను కూడా ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తున్నారుగ్రానైట్ వంటి ఖనిజాలపై సీనరేజ్‌ను వసూలు చేసే సమయంలో వాటి ఘనపుటడుగులు, విస్తీర్ణం ఆధారంగా లెక్కించేవారు. అయితే తాజాగా ఖనిజం బరువు ఆధారంగా సీనరేజ్‌ను లెక్కించాలన్న కొత్త ప్రతిపాదన కూడా తెరపైకి తీసుకువస్తున్నారు. ఖనిజ విస్తీర్ణం కన్నా బరువును ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల సీనరేజ్ లెక్కలు పక్కాగా ఉంటాయని అధికారులు అంటున్నారు. ఈ విధానంతో 25 శాతం ఆదాయం అదనంగా పెరుగుతుందని వారు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఖనిజాల అక్రమ రవాణాకు చెక్ పెట్టవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు. ఆదాయం పెరిగినా ప్రయివేటుకు బాధ్యతలు అప్పగించడం వల్ల ప్రభుత్వం కొంత కమిషన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని భావిస్తున్నారు. రవాణా చేసే వారి నుంచి ప్రయివేటు సంస్థలు కమిషన్ తీసుకుంటే అది వినియోగదారులపై ఆర్థికంగా ప్రభావం పడుతుందని అంటున్నారు.

## మళ్లీ గాజు వాకలోనే పవన్



విశాఖపట్టణం, జూన్ 23, (న్యూస్ పల్స్)వన్ కళ్యాణ్ కి ఇపుడు అర్జంటుగా సేఫెస్ట్ ప్లేస్ ఒకటి కావాలిట. ఆయన ఇల్లు కట్టుకుని ఉండడానికి కాదు. ఎన్నికల్లో పోటీ చేసి గెలవడానికి. అసెంబ్లీలో అధ్యక్ష అని గొంతు సవరించడానికి. పవన్ చూపు చూస్తే ఆ మూడు జిల్లాల మీదనే ఉంది అంటున్నారు. విశాఖ ఉభయ గోదావరి జిల్లాలలోనే మరోమారు తన లక్ ని పరీక్షించుకోవాలని పవన్ కళ్యాణ్ చూస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఆయన విశాఖలోని గాజువాక, పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం నుంచి పోటీ చేస్తే రెండు చోట్ల దారుణంగా ఓడిపోయారు. అది జరిగి ఇప్పటికి రెండేళ్ళు అయింది ఆయన రాజకీయ దూకుడుని కనబరచలేకపోతున్నారు.పవన్ కళ్యాణ్ ప్రస్తుతం సినిమాలలో బిజీగా ఉన్నారు. ఆయన కరోనా కారణంగా తన సినిమాల షూటింగులను వాయిదా వేసుకుని కాలక్షేపం చేస్తున్నారు. అయితే చేతిలో అయిదారు సినిమాలు ఉన్నాయి. వాటిని కచ్చితంగా పూర్తిచేస్తేనే తప్ప ఆయన అడుగు బయటపెట్టలేరు అన్న మాట ఉంది. దాంతో పవన్ కళ్యాణ్ 2023 నాటికి ఫ్రీ అవుతారు అన్న టాక్ వినిపిస్తోంది. అంటే 2024 ఎన్నికలకు ఏడాది ముందు నుంచి పవన్ కళ్యాణ్ రాజకీయంగా స్పీడ్ పెంచుతారన్న మాట. నాటికి పవన్ కళ్యాణ్ కి పోటీ చేసేందుకు ఒక కచ్చితమైన అసెంబ్లీ నియోజకవర్గం ఉండాలి అంటున్నారు. పవన్ ముందు తాను పోటీ చేయాలనుకున్న చోట గట్టిగా పర్యటనలు చేస్తారని కూడా చెబుతున్నారు.ఒకసారి ఓడిపోయామని ఏమీ బాధపడాల్సిన అవసరం లేదు. రెండవ మారు పట్టుబట్టి అక్కడ నుంచి పోటీ చేస్తే సానుభూతి కూడా వర్కౌట్ అవుతుంది. గతసారి ఓడించామన్న ఫీలింగ్ తో జనాలు టర్న్ అయితే గెలుపు గ్యారంటీ. ఇక్కడ గాజువాక గురించి చెప్పుకోవాలంటే టీడీపెకి స్ట్రాంగ్ హోల్డ్ గా ఉంది. కానీ ఈ మధ్యనే బీటలు వారుతున్నాయి. పట్టున్న నేత పల్లా శ్రీనివాసరావు భూ కబ్జా ఆరోపణలతో పాటు, సొంత పార్టీలో అసమ్మతిని కూడా ఎదుర్కొంటున్నారు. పైగా ఆయన ఈసారి ఎంపీగా పోటీ చేస్తారు అంటున్నారు. దాంతో గాజువాకలో టీడీపీకి సరైన అభ్యర్థి లేరనే అంటున్నారు. అలాగే వైసీపీలో తిప్పల నాగిరెడ్డి మళ్ళీ పోటీ చేయరు, చేసినా గెలవరు, మూడు కుంపట్లు ఆరు వర్గాలుగా వైసీపీ ఇక్కడ ఉంది.ఇదిలా ఉంటే గాజువాక నుంచే పవన్ కళ్యాణ్ మళ్ళీ పోటీ చేయాలని స్థానిక జనసైనికులు, పవన్ ఫ్యాన్స్ కూడా అంటున్నారు. గత ఎన్నికల్లో సడెన్ గా ఇక్కడ నుంచి పవన్ కళ్యాణ్ బరిలోకి దిగారని, దానికి తోడు సరైన వ్యూహాలు కూడా అనుసరించలేకపోయామని చెబుతున్నారు.

## అచ్చెన్నకు బ్యాడ్ టైమ్ స్టార్టైందా...

శ్రీకాకుళం, జూన్ 23, (న్యూస్ పల్స్)ఒకసారి తప్పు జరిగిపోతే ఇక దిద్దుబాటు చేసుకోవడం కష్టం. అందులో నమ్మకంగా ఉన్న నేతలు పార్టీ అధినాయకత్వాన్నే ధిక్కరించి మాట్లాడితే ఆయనకు ఫ్యూచర్ ఉండదు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విషయంలో అదే జరుగుతుంది. చంద్రబాబు, లోకేష్ లు అచ్చెన్నాయుడును ఇప్పటికిప్పుడు దూరం పెట్టకున్నా, భవిష్యత్ లో మాత్రం ఆయనను పక్కన పెట్టే అవకాశాలే ఎక్కువగా కన్పిస్తున్నాయి. ఇప్పటికే అచ్చెన్నాయుడు గతంలో మాదిరి ప్రాధాన్యత దక్కడం లేదు. తిరుపతి ఉప ఎన్నికల సందర్భంగా అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో దుమారం రేపిన సంగతి తెలిసిందే. చంద్రబాబు, లోకేష్ లను వ్యక్తిగతంగా దూషిస్తూ అచ్చెన్నాయుడు మాట్లాడిన తీరు పార్టీని ఇరకాటంలోకి పడేసింది. టీడీపీకి ఇక భవిష్యత్ లేదని అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమయ్యాయి. అయితే ఇవి తన మాటలు కాదని అచ్చెన్నాయుడు పూర్తిగా ఖండించలేదు. అయితే ఇటీవలే



అచ్చెన్నాయుడును రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. పైగా ఆయనపై ఈఎస్ఐ కేసు నమోదు కావడం, అరెస్ట్ చేసి జైలుకు పంపడంతో లోకేష్ వద్దంటున్నా చంద్రబాబు అచ్చెన్నాయుడుకే ప్రాధాన్యత ఇచ్చారు. అయితే తిరుపతి ఘటన తర్వాత లోకేష్ అచ్చెన్నాయుడుకు పూర్తిగా దూరమయినట్లు తెలుస్తోంది. కనీసం ఫోన్ లో కూడా పలకరింపులు లేవని చెబుతున్నారు. చంద్రబాబు కూడా ఏదైనా మీటింగ్ లో తప్ప ప్రత్యేకించి అచ్చెన్నాయుడుతో మాట్లాడిన సందర్భాలు లేవు.చంద్రబాబు, లోకేష్ లు అచ్చెన్నాయుడుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అయితే ఇది సమయం కాదని వేచి చూస్తున్నారు. దీనికితోడు అచ్చెన్నాయుడు ప్రత్యర్థి కళా వెంకట్రావు సయితం తిరుపతి ఘటన మర్చిపోకుండా పార్టీ హైకమాండ్ కు గుర్తు చేస్తుండటం కూడా ఆయనపై ఆగ్రహం చల్లారలేదంటారు. అచ్చెన్నాయుడు పదవికి ఇప్పటికిప్పుడు ముంచుకొచ్చే ప్రమాదం ఏమీ లేకపోయినా ఆయన కంటే ఇతర సీనియర్ నేతలకే ప్రాధాన్యత ఇస్తూ పక్కన పెడుతుండటం చర్చనీయాంశంగా మారింది.

## చేతికి అందని నష్టపరిహారం

కాకినాడ, జూన్ 23, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లాలో గత జులై నుంచి అక్టోబర్ మధ్య నాలుగుసార్లు తుపాన్లు, భారీ వర్షాలు వచ్చి రైతులు రూ.కోట్ల విలువైన పంటలను నష్టపోయారు. ఆయా సందర్భాల్లో పంటలను కోల్పోయిన రైతులకు పరిహారం అందించేందుకు అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించారు. గత ఏడాది సెప్టెంబర్, అక్టోబర్‌లో పంటలు నష్టపోయిన వారిలో కొందరికి పరిహారం చెల్లించింది. మిగిలిన వారికి నేటికీ పరిహారం అందలేదు. సుమారు పది కోట్ల రూపాయలు పరిహారం పెండింగ్ ఉన్నట్లు సమాచారం. జిల్లాలో వరితోపాటు పత్తి, మొక్కజన్న, అపరాల పంటలకు నష్టం వాటిల్లింది. వరి, పత్తి పంటలకు ఎకరాకు రూ.15 వేలు, అపరాలు, మొక్కజన్నకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారంగా ప్రభుత్వం నిర్ణయించింది. 33 శాతానికిపైగా పంట నష్టం జరిగితేనే పరిహారం కోసం ప్రభుత్వానికి అధికారులు సిఫార్సు చేశారు. కరోనా నేపథ్యంలో తీవ్ర ఆర్థిక ఎదుర్కొంటున్న తమకు బకాయిలు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.2019 జులై, ఆగస్టులో 18 మండలాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖాధికారులు అంచనాలు రూపొందించారు. 5,207 మంది రైతులకు చెందిన 5,240 ఎకరాల్లో వరి, 458.65 ఎకరాల్లో పత్తి పంట దెబ్బతిన్నట్లు ప్రభుత్వానికి నివేదించారు. రూ.3.46 కోట్ల నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇదే ఏడాది సెప్టెంబర్‌లో నాలుగు మండలాల్లో 465 మంది రైతులకు చెందిన 770 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని, రూ.45.86 లక్షలు పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అక్టోబర్‌లో 16,100 మంది రైతులకు చెందిన 17,144.6 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. రూ.10.25 కోట్ల నష్టపరిహారం కోసం వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. 2020 ఏప్రిల్‌లో ఆరు మండలాల్లో 286 ఎకరాల్లో వరి, నాలుగు ఎకరాల్లో అపరాలు, రెండు ఎకరాల్లో మొక్కజన్నకు నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. రూ.17.42 లక్షల పరిహారం మంజూరు చేయాలంటూ ప్రభుత్వానికి నివేదించారు.సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నష్టపోయిన వారిలో సుమారు 40 శాతం మంది రైతులకు మాత్రమే వారి ఖాతాల్లో సొమ్ము జమ అయినట్లు సమాచారం. ఆధార్, బ్యాంకు ఖాతాల అనుసంధానం సక్రమంగా లేకపోవడంతో వారిలో కొందరికి పరిహారం డబ్బులు పడలేదని, వాటిని సరిచేసే పనిలో ఉన్నామని అధికారులు చెప్తున్నారు. దీనిపై వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కెఎస్‌వి.ప్రసాద్‌ను వివరణ కోరగా, త్వరలో అందరికీ పరిహారం అందుతుందని తెలిపారు.

## హస్తినలో జగన్ లెక్కేంటీ

విజయవాడ, జూన్ 23, (న్యూస్ పల్స్)ఔను! ఈ మాట జాతీయ స్థాయిలో జోరుగా వినిపిస్తోంది. నిజానికి ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన జగన్‌కు ఎనలేని గౌరవ మర్యాదలు దక్కాయి. క్షణం తీరికలేని మంత్రులు అందరూ కూడా జగన్‌తో చర్చలు జరిపారు. ఇక, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఏకంగా.. జగన్‌ను రాత్రి విందుకు(డిన్నర్) ఆహ్వానించడం.. దాదాపు గంటా 40 నిముషాల సేపు జగన్‌తో కలిసి విందు ఆరగించడం వంటివి ఆసక్తిగా మారాయి. అయితే.. గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ మంత్రులు ఇలా ఒక్కసారిగా జగన్ వైపు మొగ్గడానికి .. ఆయనకు అంతసేపు సమయం ఇవ్వడానికి కీలకమైన కారణం ఒకటుంది. దీనిపై ఎవరికి వారు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. కొద్ది రోజుల వరకు జగన్ ఢిల్లీ వెళ్లినా బీజేపీ పెద్దలు ఆయన్ను కలిసేందుకు ఏమంత ఆసక్తి చూపేవారు కాదు.తాజా పర్యటనలో జగన్‌కు ఎందుకింత ప్రయార్టీ పెరిగింది ? జగన్‌లో ఈ కొత్త ధీమాకు కారణం ఏంటంటే.. ఇప్పుడు జగన్ అవసరమే బీజేపీకి ఎక్కువ ఉంది. అదే.. రాష్ట్రపతి ఎన్నిక. ప్రస్తుతం రాష్ట్రపతిగా ఉన్న దేశ ప్రథమ పౌరుడు రామ్‌నాథ్ కోవింద్ పదవీ కాలం వచ్చే ఏడాది మేనాటికి ముగియనుంది. దీంతో రాష్ట్రపతి ఎన్నికలకు మరో మూడు నాలుగు నెలల్లో ముహూర్తం రెడీ కానుంది. ఈ నేపథ్యంలో ఎలక్టోరల్ కాలేజీల మద్దతు .. రాష్ట్రపతిగా ఎన్నికయ్యేవారికి చాలా అవసరం. బీజేపీ నాయకుడు అయిన రామ్‌నాథ్ కోవింద్‌నే మరోసారి కూడా ఈ పీఠంపై కూర్చోబెడతారని అంటున్నారు. అయితే.. బీజేపీకి ఇప్పుడు ఎలక్టోరల్ కాలేజీలో రాష్ట్రపతిని ఎన్నుకునేందుకు మద్దతు లేదు.అంటే.. చాలా రాష్ట్రాల్లో బీజేపీ ఓడిపోవడంతో అధికారం కోల్పోయి.. ఎలక్టోరల్ కాలేజీలో ఓట్లు తగ్గాయి. దీనికితోడు ఎన్డీయేలో చాలా పార్టీలు బీజేపీతో విభేదించి బయటకు వచ్చాయి. ఇక రాజ్యసభలో బీజేపీ బలం రోజు రోజుకు తగ్గిపోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ ఆ పార్టీకి పలు కీలక బిల్లుల విషయంలోనూ, ఇటు వాయిస్ వినిపించే విషయంలోనూ చాలా ఇబ్బందులు తప్పవు.

# బీద సోదరుల దారేది

నెల్లూరు, జూన్ 23, (న్యూస్ పల్స్)నెల్లూరు జిల్లాలో బీద కుటుంబం రాజకీయంగా, వ్యాపారపరంగా పేరును సంపాదించుకుంది. బీద మస్తాన్ రావు, బీద రవించంద్ర యాదవ్ లు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక వెలుగు వెలిగే వారు. బీసీ సామాజికవర్గం కావడంతో బీద కుటుంబానికి పార్టీలో ప్రాముఖ్యత లభించేది. అయితే వైసీ?పీ ఆవిర్భావం తర్వాత క్రమేపీ బీద కుటుంబం రాజకీయంగా ఇబ్బందులు పడుతుంది.బీద మస్తాన్ రావు గతంలో కావలి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి బీద మస్తాన్ రావు, రవిచంద్రయాదవ్ లు తెలుగుదేశం పార్టీలో ఎదిగారు. ప్రతి ఎన్నికల్లో వీరి కుటుంబానికి టిక్కెట్ ఇవ్వడం తెలుగుదేశం పార్టీలో ఆనవాయితీగా వస్తుంది. 2014 ఎన్నికల్లోనూ కావలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి? బీద మస్తాన్ రావు ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంటుకు పోటీ చేసి ఓటమి చెందారుబీద మస్తాన్ రావు ఎన్నికల అనంతరం వైసీపీలో చేరిపోయారు. ఆయన వైసీపీలో రాజ్యసభ పదవి కోసం చేరారన్న ప్రచారం జరిగింది. అయితే రెండుసార్లు రాజ్యసభ పదవులను జగన్ భర్తీ చేసినా బీద మస్తాన్ రావు పేరును జగన్ పరిగణనలోకి తీసుకోలేదు. అయినా బీద మస్తాన్ రావు ప్రస్తుతం వైసీపీలోనే ఉన్నారు. క్రియాశీలకంగా లేకపోయినా ముఖ్యమైన కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అయినా ఆయనకు రాజ్యసభ పదవి దక్కడం అనుమానంగానే ఉంది.మరోవైపు బీద మస్తాన్ రావు సోదరుడు బీద రవిచంద్రయాదవ్ మొన్నటి వరకూ ఎమ్మెల్సీగా ఉండేవారు. 2015లో గవర్నర్ కోటాలో చంద్రబాబు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. అయితే ఆయన పదవీ కాలం పూర్తయింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన పేరుబలంగా విన్పించింది. చివరి నిమిషంలో అచ్చెన్నాయుడు పేరును ఖరారు చేశారు. ఇక టీడీపీలో ఎలాంటి కీలక పదవి లభించే అవకాశాలు లేవు. మొత్తం మీద బీద బ్రదర్స్ రెండు పార్టీల్లో ఉన్నా పదవులు దక్కడం కష్టమేనన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.

# మళ్లీ వివాదంలో కాటసాని...

కర్నూలు, జూన్ 23, (న్యూస్ పల్స్)కాటసాని రాంభూపాల్ రెడ్డి దశాబ్దాల నుంచి రాజకీయాలు చేస్తున్నారు. ఆయనపై గతంలో ఫ్యాక్షన్ ముద్ర ఉన్నప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆయన మారుతూ వస్తున్నారు. ఒకే నియోజకవర్గం నుంచి దాదాపు ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలవడం అంటే సామాన్యమైన విషయం కాదు. పార్టీలు మారినా, ప్రజల అండ ఉందని కాటసాని రాంభూపాల్ రెడ్డి అనేక సార్లు నిరూపించుకోగలిగారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి దాదాపు మూడు దశాబ్దాల నుంచి పాణ్యం నియోజకవర్గం కేంద్రంగా రాజకీయాలు చేస్తూ వస్తున్నారు. 1985లో తొలిసారి గెలిచిన



ఆయన తర్వాత వెనక్కు తిరిగి చూసుకోలేదు. 1985, 1989, 1994, 2004, 2009 ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి పాణ్యం నియోజకవర్గంలో విజయం సాధించారు. 2014లో సయితం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థిని పక్కన పెట్టి తాను ద్వితీయ స్థానంలో ఉన్నారు. 60 వేల ఓట్లను సాధించి ప్రజా బలం ఉందని నిరూపించుకున్నారు. 2019 ఎన్నికల్లో కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆరోసారి విజయం సాధించారు.అయితే కాటసాని రాంభూపాల్ రెడ్డి పై ఇప్పుడు జంట హత్యల వివాదం ఉంది. టీడీపీ నేతలు ప్రతాప్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి హత్యల వెనక కాటసాని ఉన్నారన్నది టీడీపీ నేతల ఆరోపణ. చంద్రబాబు, లోకేష్ నుంచి అందరూ అదే విమర్శ చేస్తున్నారు. అయితే ఈ హత్య కేసులో నిందితులు టీడీపీ ఇన్ ఛార్జి గౌరు చరితకు 2014 ఎన్నికల వరకూ అనుచరులుగా ఉన్నారు. గ్రామంలో నెలకొన్న వివాదమే ఈ హత్యలకు కారణమని చెబుతున్నారు.ఇక హత్యకు గురైనా ప్రతాప్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి లు ఇద్దరూ ఒకప్పుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి కి అనుచరులే కావడం విశేషం. అయితే వారు తెలుగుదేశంలోకి మారిపోయి అక్కడే గ్రామంలో నేతలుగా కొనసాగుతున్నారు. వారిని హత్య చేయించాల్సిన అవసరం తనకు లేదంటున్నారు. కేవలం త్వరలో మంత్రి వర్గ విస్తరణ ఉండటం, ఆరు సార్లు గెలవడంతో కాటసానికి ఛాన్స్ ఉందని భావించి ప్రత్యర్థులు బురద జల్లుతున్నారని కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు చెబుతున్నారు. మొత్తం మీద కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ వివాదం నుంచి ఎలా బయటపడతారో చూడాల్సి ఉంది.

# కుటుంబం ఆత్మహత్య

కర్నూలు కర్నూలు నగరంలోని వడ్డేగేరిలో విషాదం చోటు చేసుకుంది. ఏం కష్టం వచ్చిందో ఏమో.. ఓ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంది. విషం తాగి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు బలవన్మరణానికి పాల్పడ్డారు. మృతుల్లో దంపతులు ప్రతాప్ (42), హేమలత(36) , కుమారుడు జయంత్ (17), కుమార్తె రిషిత (14) ఉన్నారు. ప్రతాప్ టీవీ మెకానిక్గా పనిచేస్తున్నాడు. జయంత్ డిప్లొమా చేస్తుండగా.. రిషిత ఏడో తరగతి చదువుతోంది.ఉదయం ఎంతసేపటికీ తలుపుతెరవకపోవటంతో.. అనుమానం వచ్చిన బంధువులు తలుపు కొట్టారు. అయినా స్పందించకపోవడంతో.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. తలుపు పగులగొట్టి చూడగా.. నలుగురూ విగతజీవులుగా పడిఉన్నారు. బంధువులు, స్నేహితులు కరోనా కారణంగా మరణించినందుకే.. మనస్తాపానికి గురై.. విషం తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మనస్తాపానికి గురై ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సూసైడ్ నోట్లో వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సెల్ టవర్ లేక ఇబ్బందులు

**వానలో తడుస్తూ వైఎస్సార్ భీమా ఆన్లైన్ కోసం వేచిచూస్తున్న ప్రజలు**

పాడేరు పెదబయలు మండలము కిముడుపల్లి పంచాయతి పరిధిలో గల 23 గ్రామాల ప్రజలు ప్రభుత్వ పథకాలు పొందాలంటే సిగ్నల్స్ కోసం 5 కీలో మీటర్లు నడిచి కొండ మీద కు రావాల్సిందే, ఈ పంచాయతీలో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కీ ఫోన్ చెయ్యాలన్న, వాలింటర్లు ప్రభుత్వ పథకాల కు ఆన్లైన్ చెయ్యాలన్న నిత్యం ఇలాంటి పరిస్థితులే ఎదురవుతున్నాయి,

అదే విధంగా ఈ రోజు జోరుగా కురుస్తున్న వానలో సైతం గిరిజనులు తడుస్తూ నిల్చొని ఆన్లైన్ చేయించు కోవాల్సిన పరిస్థితి, కాబట్టి ఐటీడీఏ ఉన్నతాధికారులు స్పందించి గిరిజనుల అభివృద్ధి ,సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే ఈ ప్రాంతంలో సెల్ టవర్ యేర్పాటు చెయ్యాలని, ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు అంగనైని ఆనంద్ మరియు స్థానిక సర్పంచ్ మరియు పంచాయతి గిరిజన ప్రజల, గ్రామ పంచాయతి వాలంటీర్లు తెలియజేసారు.

# మొదటి డోసు ఆస్ట్రాజెనెకా.. రెండో డోసు మోడెర్నా తీసుకున్న జర్మనీ చాన్సలర్



బెర్లిన్: కరోనా వైరస్ వ్యాక్సిన్ల మిక్సింగ్ యురోపియన్ దేశాల్లో సాధారణమైపోయింది. ఇంతకుముందు ఇటలీ ప్రధాని తొలి డోసు ఫైజర్, రెండో డోసు ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ తీసుకోగా.. జర్మనీ చాన్సలర్ ఏంజెలా మెర్కెల్ కూడా అదే పని చేశారు. ఆమె తొలి డోసుగా ఆస్ట్రాజెనెకాను, రెండో డోసుగా మోడెర్నా వ్యాక్సిన్ తీసుకోవడం గమనార్హం. మంగళవారమే ఆమె రెండో డోసు తీసుకున్నట్లు ఆమె అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు. 66 ఏళ్ల మెర్కెల్ ఏప్రిల్లో తన తొలి ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ తీసుకున్నారు.ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ల వల్ల రక్తం గడ్డ కడుతోందని చాలా యురోపియన్ దేశాలు ఈ వ్యాక్సిన్పై తాత్కాలిక నిషేధం విధించిన విషయం తెలిసిందే. జర్మనీ కూడా 60 ఏళ్లు పైబడిన వాళ్లకే ఈ వ్యాక్సిన్ను పరిమితం చేసింది. ఆ తర్వాత కొన్నాళ్లకు మళ్లీ పూర్తి స్థాయిలో ఈ వ్యాక్సిన్ను ఇస్తున్నారు. ఇక తొలి డోసు ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ తీసుకున్న వాళ్లు రెండో డోసుగా మరో వ్యాక్సిన్ తీసుకోవచ్చనీ జర్మనీ ప్రకటించింది.జర్మనీతోపాటు పలు యురోపియన్ దేశాలు కూడా ఇలా వ్యాక్సిన్ మిక్సింగ్ను ప్రోత్సహిస్తున్నాయి. తొలి డోసు ఒక వ్యాక్సిన్, తర్వాతి డోసు మరో వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల రోగ నిరోధకత మరింత మెరుగైనట్లు పలువురు నిపుణులు కూడా చెబుతుండటంతో వ్యాక్సిన్ మిక్సింగ్కు డిమాండ్ పెరుగుతోంది. ఏకంగా దేశాధినేతలే వేర్వేరు వ్యాక్సిన్లు తీసుకుంటున్నారు.

# ప్రైవేటీకరణకు మరో రెండు బ్యాంకులు..

ఢిల్లీ,జూన్ 23: కేంద్ర ప్రభుత్వం మరో రెండు బ్యాంకులను ప్రయివేటీకరించాలని నిర్ణయించింది. ప్రయివేటీకరించేందుకు నీతి అయోగ్ ఇటీవల పలు బ్యాంకులను సిఫార్సు చేసింది. తాజాగా ఆ జాబితా నుంచి రెండు బ్యాంకులను షార్ట్ లిస్ట్ చేసినట్లు తెలుస్తున్నది. సెంట్రల్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుల ప్రయివేటీకరణకు మొగ్గు చూపుతున్నట్లుగా సమాచారం. త్వరలో ఇందుకు సంబంధించి నిర్ణయం వెలువడనున్నది.ప్రభుత్వరంగంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(సీబీఐ)ల యాజమాన్యం త్వరలో చేతులు మారనున్నాయి. ప్రయివేటీకరణలో భాగంగా ఈ రెండు బ్యాంకుల ఈక్విటీలో తొలుత 51 శాతం వాటాను ప్రయివేటు సంస్థలకు విక్రయించాలని నీతి ఆయోగ్ సిఫార్స్ చేసింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నాయకత్వంలోని కార్యదర్శుల కమిటీ ఈ విషయాన్ని పరిశీలిస్తున్నది. ఈ కమిటీ సిఫార్సు ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపనున్నది.

# వాలంటీర్లు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి....

**49 వ వార్డు సచివాలయంలో నూతన వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత...**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి. అంజద్ భాష**

కడప,జూన్ 23 వాలంటీర్లు సచివాలయాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేర వేయడంలో మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి.అంజాద్ బాష,నగర మేయర్ సురేష్ బాబు సంయుక్తంగా అన్నారు. బుధవారం ఉపముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో 49 వ డివిజన్ అలంఖాన్ పల్లి పరిధిలోని సచివాయంలో నూతనంగా ఎన్నికైనా 8 మంది వాలంటీర్లకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్ బి. అంజద్ బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ముందుచూపుతో ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకందించడంలో వాలంటీర్లదే ప్రముఖ పాత్ర అన్నారు. వాలంటీర్లందరూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి,ప్రజల సమస్యలను సచివాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిస్కార మార్గం చూపాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అవినీతికి ఆస్కారం లేకుండా,కుల మత, రాజకీయ భేదాలు చూడకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిట చేర్చడంలో వాలంటీర్లు ముఖ్య భూమిక పోషించాలన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా సహృదయం తో కష్టించి పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో 49 వ డివిజన్ ఇంచార్జ్ గిండి మధువర్ధన్ రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనివాసులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అంటే డబ్బు ఇవ్వడం కాదు

విజయనగరం కాశ్మీర్ కి నెహ్రు ....ప్రత్యేక హక్కులి కల్పించటం వలనే బీజేపీ ఏర్పడింది. నెహ్రూ విధానాలను వ్యతిరేకిస్తూ క్యాబినెట్ నుండి బయటకు వచ్చిన వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ. దేశంలో రెండు జెండాలు అనే విధానాలను వ్యతిరేకిస్తూ నెహ్రు పోకడలను తిప్పి కొట్టిన వ్యక్తి శ్యామ్ ప్రసాద్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు అన్నారు.భారతదేశంలో కాశ్మీర్ విలీనం కావాలని పట్టుబడిన వ్యక్తి శ్యామ్ ప్రసాద్. కాశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు చేశాం. టూరిజం గా అభివృద్ధి చేశాం. గత రెండేళ్లలో 300 కోట్లతో ఎన్. ఆర్.జి.ఎస్.పథకం లో భాగంగా 300 కోట్లతో ఏపీలో మొక్కలు నాటామని అన్నారు.ప్రస్తుతం ఒక్క మొక్క కూడా కనబడలేదు. ప్రభుత్వ పరిపాలన విధానంలో పోకడలను మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎంత మేరకు అప్పులి చేయాలి, ఎంత మేరకు ఖర్చు పెట్టాలో ఆలోచన చేయాలని అన్నారు.వస్తువును కొనకూడదు, మనమే తయారు చేసి విదేశాలకు అమ్మాలి అనే విధంగా మోడీ పాలన చేస్తున్నారు. సంక్షేమం అంటే డబ్బు ఇవ్వడం కాదు. ఓట్ల కోసమే పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పేద వాళ్ళకి అనేక కార్యక్రమాలును ప్రవేశ పెడితే ఏపీ ప్రభుత్వం వాటిని నిలుపుదల చేసింది. విభజన భాగంలో విడిపోయి ఏపీ నస్తపోయిందని అన్నారు.ఉద్యోగాలు కల్పించే ఇండస్ట్రీకి స్థాపనకు డబ్బులు లేవు అంటాడు. కేంద్ర సహకరం చేస్తుందని చెప్పినా దానికి సహకరించలేదు. కోవిడ్లో వ్యవహరించిన తీరు అన్యాయం. ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది. మద్యం విషయంలో 20 కొంటున్నారు 300 లకు అమ్ముతున్నారు. విభజన హామీల విషయంలో చర్చలకు బీజేపీ సిద్ధం,ఏపీ ప్రభుత్వం ఏమి ఇవ్వలేదంటూ ప్రచారం చేస్తోంది.మోడీ ప్రభుత్వం ఏం నిధులు ఇచ్చిందో వారికే తెలియజేస్తాం. కృష్ణ, గోదావరి వాటర్ విషయంలో తెలంగాణ వాళ్ళు అడ్డుకున్నారని అన్నారు.పోలవరం ముంపు మండలాల కోసం బీజేపీ పోరాటం చేసింది. చంద్రబాబు,

రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణ వాళ్లే ఇరిగేషన్ మంత్రులు గా ఉన్నారు. ఆనాడు ఏపీని తాకట్టు పెట్టారు,తద్వారా అనేక విధాలుగా నష్టపోయాం. తెలంగాణ విడిపోయి కూడా ఆంధ్రులను శత్రువులు గా చూస్తున్నారు. వాటర్ మీద ఆలోచన చేసేందుకు క్యాబినెట్ ర్యాన్క్ తో కుడికొని ఆఫీసర్ తో ఉన్న వాటర్ బోర్డును వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. తోటపల్లి,వంశధార ప్రాజెక్టులు అసంపూర్తిగా ఎందుకు నిలిచాయి.దీని గురించి ఎవరు ఎందుకు మాట్లాడారు. పోలవరం మాదిరిగానే ఉత్తరాంధ్రలో ఉన్న ప్రాజెక్టులో త్వరగతిన ఎందుకు నిర్మాణం చేయరని ప్రశ్నిస్తున్నామని అయన అన్నారు.

# హైదరాబాద్లో పట్టాలెక్కిన ఎంఎంటీఎస్ రైళ్లు




హైదరాబాద్ : నగర ప్రయాణికులకు శుభవార్త. సుమారు 15 నెలల తర్వాత ఎంఎంటీఎస్ రైళ్లు పునరుద్ధరించబడ్డాయి. దీంతో బుధవారం ఉదయం ఎంఎంటీఎస్ రైళ్లు పట్టాలెక్కాయి. లాక్డౌన్ ఎత్తేయడంతో దక్షిణ మధ్య రైల్వే అధికారులు రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. తొలి దశలో కేవలం పది రైళ్లు మాత్రమే నడవనున్నాయి. ఉదయం 7.50 గంటల నుంచి రాత్రి 7.05 వరకు ప్రయాణికులకు రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. ఫలక్నుమా ? లింగంపల్లి మధ్య మాత్రమే రైళ్లను నడుపుతున్నారు. క్రమంగా రైళ్లను పెంచనున్నారు. కరోనా మహమ్మారి కారణంగా గతేడాది మార్చి 23న రైళ్లను నిలిపివేసిన విషయం తెలిసిందే. విద్యార్థులకు సంబంధించిన పాస్లను పొడగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో ఎప్పటికప్పుడు శానిటైజ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. తప్పనిసరిగా ప్రయాణికులు కొవిడ్ నిబంధనలు పాటించాలని రైల్వే అధికారులు సూచించారు. విధిగా మాస్కులు ధరించడంతో పాటు, తరచూ చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు.

నేటి నుంచి నడిచే ట్రైన్ల వివరాలు..

ఫలక్నుమా-లింగంపల్లి సర్వీస్ (47154) ఉదయం 7.50కి ఫలక్నుమా నుంచి బయల్దేరి, 9.07 గంటలకు లింగంపల్లి చేరుతుంది. ఈ రైలు సికింద్రాబాద్కు ఉదయం 8.20కి చేరుకుని, 8.22 గంటలకు తిరిగి బయల్దేరుతుంది.

లింగంపల్లి-ఫలక్నుమా సర్వీస్ (47178) ఉదయం 9.20కి లింగంపల్లి నుంచి బయల్దేరి, 10.42కి ఫలక్నుమా చేరుతుంది. ఈ రైలు సికింద్రాబాద్కు 10.10కి చేరుకుని, 10.1 2గంటలకు తిరిగి బయల్దేరుతుంది.

ఫలక్నుమా-లింగంపల్లి సర్వీస్ (47157) ఉదయం 10.55కి ఫలక్నుమా నుంచి బయల్దేరి, 12.12కి లింగంపల్లి చేరుతుంది. ఈ రైలు సికింద్రాబాద్కు 11.30కి చేరుకుని, 11.32 గంటలకు తిరిగి బయల్దేరుతుంది.

లింగంపల్లి-ఫలక్నుమా సర్వీస్(47181) మధ్యాహ్నం 12.40కి లింగంపల్లి నుంచి బయల్దేరి 2 గంటలకు ఫలక్నుమా చేరుతుంది. ఈ రైలు సికింద్రాబాద్కు 1.25కి చేరుకుని, తిరిగి 1.27 గంటలకు బయల్దేరుతుంది.

ఫలక్నుమా-లింగంపల్లి సర్వీస్(47162) సాయంత్రం 4.20కి ఫలక్నుమా నుంచి బయల్దేరి, 5.45కి లింగంపల్లి చేరుతుంది. ఈ రైలు సికింద్రాబాద్కు 4.55కు చేరుకుని, తిరిగి 4.57గంటలకు బయల్దేరుతుంది.

లింగంపల్లి-ఫలక్నుమా సర్వీస్ (47188) సాయంత్రం 6.05కి లింగంపల్లి నుంచి బయల్దేరి, 7.32కి ఫలక్నుమా చేరుతుంది. ఈ రైలు సికింద్రాబాద్కు 6.50కు చేరుకుని, తిరిగి 6.52 గంటలకు బయల్దేరుతుంది.

లింగంపల్లి-హైదరాబాద్ సర్వీస్ (47131) ఉదయం 8.43కి లింగంపల్లి నుంచి బయల్దేరి, 9.28 గంటలకు హైదరాబాద్ చేరుతుంది.

హైదరాబాద్-లింగంపల్లి సర్వీస్ (47107) ఉదయం 9.36కి హైదరాబాద్ నుంచి బయల్దేరి, 10.21 గంటలకు లింగంపల్లి చేరుతుంది.

లింగంపల్లి-హైదరాబాద్ సర్వీస్ (47141) సాయంత్రం 5.15కి లింగంపల్లి నుంచి బయల్దేరి, 6.05గంటలకు హైదరాబాద్ చేరుతుంది.

హైదరాబాద్-లింగంపల్లి సర్వీస్ (47119) సాయంత్రం 6.15కి హైదరాబాద్ నుంచి బయల్దేరి, రాత్రి 7.05 గంటలకు లింగంపల్లి చేరుతుంది.

# మానవ సేవయే..మాధవ సేవ

**పేద కుటుంబాలను ఆదుకున్న పరశురామ బ్రాహ్మణ సేవా సంగం**

పత్తికొండ మానవ సేవయే..మాధవ సేవ అంటూ కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం పత్తికొండ మండలంలోని పెద్దహుల్తి గ్రామానికి చెందిన పేద బ్రాహ్మణుడు కరణం నరసింహారావు, పత్తికొండ పట్టణానికి చెందిన దేశాయి శైలజ , ఒంటిపల్లె సుజాత , తుగ్గలి మండలంలోని జొన్నగిరి గ్రామానికి చెందిన సుజాతల కష్టాలను గుర్తించిన పీబీఎస్ఎస్ ఆ కుటుంబాలను అక్కున చేర్చుకొని సాయం అందించింది. కరోనా సమయంలో ఎలాంటి ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు అండగా నిలిచిన సంగం ఒక్కొక్కరికి సోనా మసూరి 25 కేజీల బియ్యం ప్యాకెట్ అందజేశారు. ఇంటికి పెద్ద దిక్కులేక చిన్న పిల్లలతో జీవనం చేస్తున్న వారి కుటుంబాలకు సంఘము ధైర్యాన్ని నూరిపోసింది. ఎలాంటి కష్టాలు వచ్చినా మరిన్ని సమస్యలు ఎదురైనా వాటిని ఎదుర్కొని నిలబడాలంటూ భుజముపై తట్టి తోడుగా నిలిచిన సంఘానికి పేద బాధితులు ఆస్వాదించారు. గతంలో మాకు ఎన్నో సమస్యలు, ఎన్నో కష్టాలను చూశారే తప్ప మాకు ఇలా ఆదుకున్న సందర్భాలు లేవంటూ కంటనీరు తీశారు. పరశురామ బ్రాహ్మణ సేవా సంఘ వ్యవస్థాపకుడు యర్లపాటి శ్రీధర్ శర్మ అందించిన ఆర్థిక సహాయంతో రాష్ట్రములోని 13 జిల్లాలలో సంగంలో సభ్యత్వం తీసుకొని పేద వారు అయింటే కంటి చూపులేనివారికి అపరేష న్ చేయించారు. బోధకాలు ఉన్న వారిని ఆదుకున్నారు. ఇంటి పెద్ద మృతి చెందితే అపకర్మలకు సాయం అందించారు. రోడ్డు ప్రమాదంలో గాయాలు అయిన వారికి తోడుగా నిలిచి వైద్య చికిత్సలు చేయించారు. సంగంలో సభ్యత్వం కలిగిన వారికి లైఫ్ గ్రూప్ ఇన్స్ రెన్స్ చేయిండంలో సంగం ప్రథమ స్థానంలో నిలిచింది.

# జాబ్ లెస్ క్యాలండర్ రద్దు చేయాలి

విశాఖపట్నం నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు పైచిలుకు ఇస్తానని చెప్పి జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.తక్షణమే జీవో నెంబర్ 39తో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ని రద్దు చేసి నూతనంగా అన్ని శాఖల ఉద్యోగలు పారదర్శకంగా ఉండేలా చూడాలని జాబ్ క్యాలెండర్ మరియు జీవో నెంబర్ 39 కాఫీల ప్లకార్డులతో నిరసన కార్యక్రమంతో తెలియజేశారు. ప్రతియేటా స్పెషల్ డిఎస్సి తీస్తామన్నారు అలాగే రెండు సంవత్సరాలకొకసారి మెగా డీఎస్సీ తిస్తామన్నారు దానిపై స్పష్టత లేదు, ఇటువంటి జాబ్ క్యాలండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతీ యువకులకు, అలాగే గ్రూప్ -1 గ్రూప్-2 ప్రిపేర్ అవుతున్నటువంటి వారి ఆశలపై నీళ్లు చల్లారు తక్షణమే ఈ జాబ్ క్యాలెండర్ ని రద్దు చేసి నూతన జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయాలని అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో దుడ్డు వినోద్ కుమార్ కార్యనిర్వాహక కార్యదర్శి, నందిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన ఈఓ కుటుంబాన్ని ఆదుకున్న ఈవోలు

**లక్షా 18 వేలు ఆర్థికసహాయం అందించారు**

నంద్యాల జిల్లాలోని దేవాలయాల్లో దేవుడి సన్నిధిలో కొన్నేళ్లుగా దేవాదాయశాఖ అధికారిగా వి.బు డ్డన్న విధులు నిర్వహించారు.ఆయన పనిచేసిన అన్ని దేవాలయాల్లో దేవాలయం అభివృద్ధికి పట్టుబడ్డారు.దైవసన్నిధిలో ఎన్నో సేవలు చేసిన ఆయనపై దేవుడు కనుకరించకపోవడం బాధాకరం.కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందడం బాధాకరం.జిల్లాలోని పలుదేవాలయాల్లో విధులు నిర్వహించి మచ్చలేని అధికారిగా గుర్తింపు పొందారు.పెద్ద,చిన్నా అనే భేదం లేకుండా అందరితో కలుపుగోలుగా ఉండేవారు.ఇతరవ్యాపకాలు లేకపోవడం జీతంతోనే కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారు.ఈ నేపథ్యంలోనే జిల్లాలోని దేవాదాయశాఖ అధికారులు దాదాపు 20 మంది కలిసి ఏకంగా 1లక్షా 18 వేల రూపాయలు ఆయన భార్యకు అందజేశారు.తోటి అధికారి,స్నేహం అంటే ఇదేరా అని నిరూపించారు దేవాదాయశాఖ అధికారులు.

# పట్నంలో ఏనుగులు

చిత్తూరు చిత్తూరు జిల్లా పలమనేరు లో పట్టపగలే టౌన్ సమీపంలో 15 ఏనుగుల గుంపు తిరుగడం కలకలం రేపింది. బుధవారం ఉదయం పలమనేరు టౌన్ లోని రాధా బంగ్లా సమీపంలో సుమారు 15 ఏనుగులు ఇళ్ల మధ్యలో నుంచి రోడ్డు దాటాయి. దాంతో స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. అడవుల్లో ఏనుగులను చూసాం. రోడ్లు దాటుతుంటడా చూసాం. ఇప్పుడు టౌన్ లో చూస్తున్నామని అంటున్నారు. ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతకాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ఇంత జరుగుతున్న అటవీశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, రాత్రి వేళ పలమనేరు పట్టణంలోకి ప్రవేశించిన ఏనుగుల గుంపు రాత్రంతా కురప్పపల్లి, రామాపురం ప్రాంతంలోని పంట పొల్లాలోకి దిగాయి. పలమనేరు పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలోని రాధా బంగ్లా, మిషన్ స్కూల్ కాంపౌండ్ ప్రాంతంలో బీభత్సం సృష్టించాయి.పెద్ద సంఖ్యలో ఏనుగు లు ప్రవేశించడంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏనుగుల గుంపు నుంచి తమను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# హాట్ హాట్ గా జివీఎంసీ సమావేశం

విశాఖపట్నం మహా విశాఖ నగర పాలక సంస్థ రెండో పాలక వర్గ సమావేశంలో గందరగోళం చోటు చేసుకుంది. నగర మేయర్ హరి వెంకటకుమారి అధ్యక్షతన కోవిడ్ నిబంధనల అనుగుణంగా కౌన్సిల్ సమావేశం కొనసాగుతోంది. 125 ప్రధాన అంశాలు, మరో 11 సప్లిమెంటరీ అంశాలతో కలిపి మొత్తం 136 చర్చనీయాంశాలతో కూడిన భారీ అజెండాను అధికారులు రూపొం దించారు. ఈ క్రమంలో నగరాభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించ కుండా టీడీపీ కార్పొరేటర్లు అడ్డుకొని సమావేశంలో గందరగోళం సృష్టిం చారు. టీడీపీ కార్పొరేటర్ల తీరుపై వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.పన్ను పెంపుపై పలు పార్టీలకు చెందిన కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో గందరగోళం నెలకొంది.

# పోలవరం డ్యామ్ లో ఏమి జరుగుతోంది? :: దేవినేని

ఏలూరు జూన్ 23, (న్యూస్ పల్స్)పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ బహుళార్థక సాగర్ ప్రాజెక్ట్. సుమారు 56 లక్షల ఎకరాలకు నీరు అందిస్తుంది. పోలవరం ప్రాజెక్టును పోలవరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేసాడు జగన్ రెడ్డి. 900 కోట్లు ఖర్చు పెట్టి పోలవరం డ్యామ్ లో నీళ్లు ఎత్తిపోస్తారంటా ! ఏమి జరుగుతుంది పోలవరం డ్యామ్ లో అని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. ఊరువాడ తిరిగి పోలవరం పునాదులు కూడా లెగలేదుఅని అబద్ధపు ప్రచారం చేసి ముఖ్యమంత్రి సీటులో కూర్చున్నావు. ఇప్పుడు చేతులు కట్టుకొని కూర్చున్నావు. ఇంత చేతకాని ప్రభుత్వమా, ఇంత చేతగాని ముఖ్యమంత్రి అని ప్రజలు అడుగుతున్నారు. పోలవరం నిర్వాసితులకు 10 లక్షలు అన్నావు ఇచ్చావా ? 18,622 కుటుంబాలకు పునరావాసం కల్పించారా ? వాళ్లకు ఇవ్వాల్సిన 3 వేల కోట్లు ఇచ్చారా ? పేదవాళ్ళంటే అంత అలుసా ? డ్యామ్ సైట్ లో స్పిల్ వే, స్పిల్ ఛానెల్, అప్రోచ్ ఛానెల్ కట్టేటప్పుడు డ్యామ్ సైట్ నిర్వాసితులు ధర్నాలు చేస్తున్నారు. వాళ్లకు మానవతా దృక్పథం తో మళ్ళీ వాళ్లకు డబ్బులు చెల్లించామని అన్నారు.పోలవరం పనులను 71% పూర్తి చేశారు చంద్రబాబు. నేను అడుగుతున్నా ఈ రెండు సంవత్సరాల కాలంలో ఎంత పని పూర్తి చేశారు చెప్పండి ? మహాలక్ష్మి, మారకం సావిత్రి వాళ్ళ అకౌంట్ లో కోట్ల రూపాయలు డిపాజిట్ అయ్యాయి కొంతసేపటికి ఆ డబ్బులకు కాళ్ళు వచ్చాయి. ఏమి చేస్తున్నారు ఎమ్మెల్యే లు, అధికారులు .. ఆ డబ్బులు ఏ పందికొక్కులు జేబులో కి వెళ్ళాయి జగన్ రెడ్డి ? ఎందుకు నోరు తెరవడం లేదు ముఖ్యమంత్రి. పోలవరం నిర్వాసితుల దగ్గరకు ముఖ్యమంత్రి ఎందుకు వెళ్ళలేక పోతున్నాడు ? రివర్స్ డైవర్సన్ కమిటీ ఎవరి ఆధ్వర్యంలో నడుస్తుంది. ఇరిగేషన్ మంత్రి బూతులు మాట్లాడడం తప్ప పనులు ఎంత శాతం పూర్తి అయ్యాయో చెప్పడు. 20 జూన్ నాటి కి పూర్తి చేస్తామని చెప్పారు 21 జూన్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు ఏమైంది. సెంట్రల్ వాటర్ కమిషన్ ఏమి చెప్పింది ? ఎందుకు బయట పెట్టడడం లేదు ? ప్రతి సోమవారం పోలవరం చేసుకొని పనులు ఎంతవరకు వచ్చిందో మీడియా కు ఇచ్చేవాళ్ళము. ప్రపంచానికి చెప్పామని అన్నారు.

పోలవరం చూడడానికి వచ్చిన రైతులు తిన్న భోజనం మీద పడి ఎడిసావు జగన్ రెడ్డి. కేంద్రం క్లియర్ గా చెప్పింది పోలవరంలో ఎటువంటి అవినీతి జరగలేదని. ఐనా, పీటర్ కమిటి లు వేసి మా మీద పడి ఏడిచావు. పోలవరం ప్రాజెక్ట్ గినిస్ బుక్ లోకి ఎక్కితే అటువంటి ప్రాజెక్ట్ పనులు నిలిపేసావు. నువ్వు చెప్పిన 6 ప్రాజెక్టులో ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేసావు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టావు ? ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ మంత్రి ఉన్నాడా ? నువ్వు నిర్దేశించుకున్న ప్రాజెక్ట్ పనులు కూడా చేయలేక పోయావు. రివర్స్ టెండరింగ్ డ్రామాలు ఆడి కమిషన్లకు కక్కుర్తి పడి ఇవాళ పొలవరాన్ని ఈ స్టేజికి తీసుకువచ్చావు. ఈ దద్దమ్మలు పట్టిసీమ పంపులు పీకేస్తామన్నారు. ఇవాళ అదే పట్టిసీమ దిక్కైంది. పురుషోత్తమ పట్నం పండబెట్టావు. పక్క రాష్ట్రం వాళ్లకు ఎందుకు సమాధానం చెప్పలేక పోతున్నారు ? కేసుల భయమా అని ప్రశ్నించారు.

## జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చేయూత లబ్ధిదారులు

రాజమహేంద్రవరం జూన్ 23, (న్యూస్ పల్స్)కడియం మండలం దామిరెడ్డిపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, కడియం మండలం వై ఎస్ ఆర్ సి పి మండల అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర ఆధ్వర్యంలో చేయూత లబ్ధిదారులు బుధవారం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చందన నాగేశ్వర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో స్త్రీల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూత కార్యక్రమం ద్వారా వారి కుటుంబాలకు అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఈ 'వైస్సార్ చేయూత' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని దీని ద్వారా మహిళలు తమ స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని, బహుళజాతి సంస్థాల తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పంధలు చేసుకొని మహిళలు అభివృద్ధికి కృషి చ్చేస్తోంది అని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు గిరజాల వీర్రాజు గారు ,అరిగేల రామ మణి,జాన్ బాబు, లాయర్ రాంబాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## దళిత వర్గాలపై జరుగుతున్న దాడులపై చర్య తీసుకోవాలి

### జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్‌కు వర్ల రామయ్య లేఖ

అమరావతి జూన్ 23 తరచుగా రాష్ట్ర వ్యాప్తంగా దళిత వర్గాలపై జరుగుతున్న దాడులపై తగు చర్య తీసుకోవాలని జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మరియు పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖ రాశారు. ప్రస్తుత ప్రభుత్వంలో దళిత వర్గాలపై ఎన్నో దాడులు జరుగుతున్నా, జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఉదాసీనంగా ఉండటాన్ని ఆయన తప్పుబట్టారు. నెల్లూరు జిల్లాలో మట్టి మాఫియా దౌర్జన్యాన్ని ప్రశ్నించిన మల్లికార్జున్‌పై తప్పుడు కేసులు బనాయించిన నెల్లూరు పోలీసులపై చర్య తీసుకోవాలని కోరారు. దాడి చేసిన అధికార పార్టీ వారిని వదిలి దళిత వర్గానికి చెందిన మల్లికార్జున్‌పై కేసు పెట్టడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని తెలిపారు. మల్లికార్జున్‌పై రౌడీషీట్ పెట్టాలని అధికార పార్టీ నాయకుల కోరిక తీర్చడం కోసం పోలీసులు తప్పుడు కేసు బనాయించారని ఆరోపించారు. రెండేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న దళిత వర్గాలపై దాడులను విచారించడానికి ప్రత్యేక కమిటీని వంవవలసిందిగా కమిషన్‌ను కోరారు.



జాతీయ మానవ హక్కుల కమీషన్ అన్నా, షెడ్యూల్డ్ కులాల కమీషన్ అన్నా, జాతీయ గిరిజన కులాల కమీషన్ అన్నా ఈ ప్రభుత్వానికి కించిత్ గౌరవం కూడా లేదని వర్ల రామయ్య లేఖలో పేర్కొన్నారు.

# కోవిషీల్డ్ మరియు కోవాక్సిన్ పొందిన వారికి కూడా ప్రమాదకరం ఎయిమ్స్ కొత్త అధ్యయనం




కరోనా వైరస్ చుట్టూ చాలా విషాలు ఉన్నాయి. పరిశోధకులు మరియు శాస్త్రవేత్తలు ప్రతిరోజూ వైరస్ ను పరిశీలిస్తున్నారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందడం మొదలుపెట్టినప్పటి నుండి కరోనా చాలా సార్లు అభివృద్ధి చెందింది. ఈ విధంగా ఉద్భవించిన కరోనా వైరస్ కు ప్రత్యేక పేర్లు ఇవ్వబడ్డాయి.అక్టోబర్ 2020 లో, భారతదేశంలో కొత్త రకం కరోనా వైరస్ కనుగొనబడింది. దీనికి డెల్టా అని పేరు పెట్టారు. రెండవ వేవ్ యొక్క అనేక చెడు ప్రభావాలకు వైరస్ కారణమని నిపుణులు అంటున్నారు. డెల్టా వైరస్ మొదటిదాని కంటే రెండవ తరంగంలో ఎక్కువ ప్రాణనష్టానికి కారణమవుతుందని చెబుతారు. తత్ఫలితంగా, టీకాలు వేయించుకోవడానికి ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.టీకాలు వేసిన వ్యక్తులకు సోకే డెల్టా వైరస్ఎయిమ్స్ మరియు ఢిల్లీలోని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ వేర్వేరు అధ్యయనాలు జరిగాయి. గత సంవత్సరం కనుగొనబడిన డెల్టా-రకం కరోనా వైరస్, కోవాక్సిన్ మరియు కోవ్‌షీల్డ్ వ్యాక్సిన్ల రెండు మోతాదులను పొందిన వ్యక్తులకు సోకుతుందని కూడా ఇది వెల్లడించింది. ఏదేమైనా, ఇంకా అధ్యయనం సమీక్షించబడలేదని గమనించాలి.జ్వరం నుండి బయటపడటానికి సులభమైన మార్గాలు..జ్వరం నుండి బయటపడటానికి సులభమైన మార్గాలు..ప్రమాదకరమైన డెల్టా రకం కరోనాగోవిట్ -19 యొక్క డెల్టా వేరియంట్ జఐ లో లభించే ఆల్ఫా వేరియంట్ కంటే 40 నుండి 50 శాతం వేగంగా మరియు ప్రమాదకరంగా వ్యాపించగలదని బ్రిటిష్ ఆరోగ్య అధికారులతో సహా ఇతర నిపుణులు అంటున్నారు. అందువల్ల, ఎయిమ్స్ అధ్యయనం ఈ రకమైన కరోనా భారతదేశంలో రెండవ తరంగ కరోనాలో కేసుల పెరుగుదలకు మరియు ఎక్కువ మరణాలకు కారణమని సూచిస్తుంది. అదనంగా, టీకాలు వేసేవారిలో డెల్టా-రకం కరోనా సంభవం ఎక్కువగా ఉన్నట్లు కనుగొనబడింది.కోల్డ్ అండ్ ఫ్లూ తగ్గించడానికి యోగాసనాలు మరియు భంగిమలుకోల్డ్ అండ్ ఫ్లూ తగ్గించడానికి యోగాసనాలు మరియు భంగిమలుఎయిమ్స్ అధ్యయనం ఆధారంగా ఏమిటి?ఢిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన ఈ అధ్యయనం 63 రోగలక్షణ కరోనా రోగుల విశ్లేషణ ఆధారంగా రూపొందించబడింది. ఈ రోగులందరికీ 5 నుండి 7 రోజులు అధిక జ్వరం ఉన్నట్లు నివేదించారు. ఈ 63 మందిలో 10 మందికి కనీసం ఒక మోతాదు కోవాక్సిన్, 53 మందికి కనీసం ఒక మోతాదు కోవ్‌షీల్డ్ వ్యాక్సిన్ పొందారు. ఆ అధ్యయనంలో 51 మంది పురుషులు, 22 మంది మహిళలు ఉన్నారు. మరో 36 మందికి రెండు మోతాదుల వ్యాక్సిన్ పొందారు.వీరిలో, 76.9 శాతం మంది డెల్టా ఇన్‌ఫెక్షన్‌తో ఒకే మోతాదులో టీకా అందుకున్నట్లు, 60 శాతం మంది రెండు మోతాదులను అందుకున్నట్లు నివేదించారు.పసుపును ఈ 4 రకాలుగా ఉపయోగిస్తే, అలెర్జీ పోతుందిపసుపును ఈ 4 రకాలుగా ఉపయోగిస్తే, అలెర్జీ పోతుందినేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ నిర్వహించిన అధ్యయనంనేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ జెనోమిక్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ బయాలజీ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో డెల్టా-రకం కరోనా కోక్లియర్ కవచాలు గ్రహీతలను ప్రభావితం చేస్తాయని కనుగొన్నారు. టీకా పొందిన 27 మంది రోగులకు డెల్టా-రకం కరోనా ఇన్ఫెక్షన్ ఉందని, సంక్రమణ రేటు 70.3 శాతం ఉందని అధ్యయనం కనుగొంది.టీకా-తప్పించుకునే డెల్టా రకం కరోనాఈ అధ్యయనాల ఫలితాలను చూస్తే, కరోనా వ్యాక్సిన్ ఎలా ఉన్నా డెల్టా రకం కరోనా దాడి చేసే ప్రమాదం ఉంది. జఐ లో కనిపించే ఆల్ఫా రకం కరోనా వ్యాక్సిన్ నుండి తప్పించుకునే అవకాశం ఉన్నప్పటికీ, డెల్టా రకం కరోనా కాదు. సంక్షిప్తంగా, కరోనా ఉత్పరివర్తనలు ఆల్ఫా మరియు డెల్టా రెండూ టీకాల ప్రభావాన్ని తగ్గిస్తాయి.

## రాస్ టేలర్‌పై జాత్యహంకార వ్యాఖ్యలు

సౌథాంప్టన్: ఇంగ్లండ్‌లో సౌథాంప్టన్ వేదికగా భారత్, న్యూజిలాడ్ మధ్య జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 5వ రోజున న్యూజిలాండ్ క్రికెటర్ రాస్ టేలర్‌కి చేదు అనుభవం ఎదురైంది. రాస్ టేలర్‌పై ఇద్దరు అభిమానులు జాత్యహంకార వ్యాఖ్యలు చేసినట్లు ఓ మహిళ ట్వీట్ చేసింది. తాను స్టేడియంలో లేనప్పటికీ, లైవ్‌లో ఆ మాటలు వినిపిస్తున్నాయని తెలిపింది. దీనిపై స్పందించిన ఐసీసీ అధికారులు.. ఆ ఇద్దరిని మైదానం నుంచి బయటకు పంపించేశారు.ఇక ఐదో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 2 వికెట్లు కోల్పోయి 64 పరుగులు సాధించింది. గిల్ (8) రోహిత్ (30; 2 ఫోర్లు) అవుట్ కాగా... పుజారా (12), కోహ్లి (8) ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 101/2తో ఆట కొనసాగించిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 249 పరుగులకు ఆలౌటైంది. విలియమ్సన్ (177 బంతుల్లో 49; 6 ఫోర్లు) రాణించగా... భారత బౌలర్లలో షమీ 4, ఇషాంత్ 3 వికెట్లు తీశారు




# ఎన్టీఆర్ - చరణ్ సినిమాలకు వర్క్ చేయనున్న యంగ్ మ్యూజిక్ సెన్సేషన్..!




యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ తమిళంలో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా కొనసాగుతున్నాడు. మాస్ సాంగ్స్ - బ్యాగ్రౌండ్ స్కోర్ అదరగొడతాడనే పేరు తెచ్చుకున్న అనిరుధ్.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరోలందరి సినిమాలకు సంగీతం సమకూరుస్తున్నాడు. ఇక తెలుగులో 'అజ్ఞాతవాసి' సినిమాతో ఎంట్రీ ఇచ్చాడు. మ్యూజిక్ బాగున్నా ఆ మూవీ డిజాస్టర్ అవడంతో ఆ ఎఫెక్ట్ అందరితో పాటుగా అనిరుధ్ పై కూడా పడింది. 'అరవింద సమేత' సినిమాకి మ్యూజిక్ అందించే ఛాన్స్ వచ్చినట్లే వచ్చి దూరమైంది. ఈ క్రమంలో నాని 'గ్యాంగ్ లీడర్' 'జెర్సీ' సినిమాలకు అద్భుతమైన సాంగ్స్ అందించినా.. తెలుగులో అతని కెరీర్ ఊపందుకోలేదు. ఈ మధ్య 'మాస్టర్' ఆల్బమ్ తో టాలీవుడ్ లో కూడా సత్తా చాటిన అనిరుద్.. ఇప్పుడు తెలుగులో రెండు భారీ సినిమాలకు వర్క్ చేసే అవకాశం దక్కించుకున్నాడని తెలుస్తోంది.తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం యువ సంగీత దర్శకుడు అనిరుధ్ 'ఎటిఆర్30' చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపికయ్యాడని తెలుస్తోంది. ఎన్టీఆర్ - కొరటాల శివ కాంబినేషన్ లో తెరకెక్కనున్న ఈ పాన్ ఇండియా సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రస్తుతం నటీనటుల సాంకేతిక నిపుణులను ఫైనలైజ్ చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ గా అనిరుద్ రవిచందర్ ను తీసుకున్నారని.. త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారని టాక్ నడుస్తోంది. అలానే శంకర్ - రామ్ చరణ్ కాంబోలో రూపొందనున్న 'ఆర్సీ15' కూడా అనిరుధ్ చేతికి వెళ్లినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మధ్యలోనే ఆగిపోయిన 'ఇండియన్ 2' సినిమాకు వర్క్ చేసిన అనిరుధ్ పనితనాన్ని మెచ్చి డైరెక్టర్ శంకర్ ఇప్పుడు చరణ్ తో చేయబోయే పాన్ ఇండియా సినిమాకి ఛాన్స్ ఇచ్చినట్లు టాక్. ఇదే కనుక నిజమై రెండు సినిమాలు సక్సెస్ అయితే అనిరుధ్ తెలుగులో బిజీ కంపోజర్ అవుతాడని చెప్పవచ్చు.

# సినిమాకున్న క్రేజ్ 'హీరోయిన్'కి లేదేంటి..??

సినీ ఇండస్ట్రీలో ఎక్కువశాతం అనుకున్నవి జరగవు అనేది నిజమవుతుంది. అందుకే కొన్నిసార్లు హీరోయిన్స్ విషయంలో సంధిగ్ధం అలాగే ఉంటుంది. ఒక్కోసారి సినిమాలు సూపర్ హిట్ అయితే హీరోయిన్స్ వెలుగులోకి రారు. మరికొన్ని సందర్భాలలో హీరోయిన్స్ క్లిక్ అవుతారు కానీ సినిమాలు ఫ్లాప్ అవుతుంటాయి. ప్రస్తుతం ఓ కుర్రహీరోయిన్ విషయంలో అనుకున్నవి జరగట్లేదట. పాన్ ఇండియా సినిమాలో నటించినా ఇప్పటివరకు సరైన గుర్తింపు రాలేదని టాక్. ఎందుకంటే ఇండియాలో ప్రస్తుతం కేజీఎఫ్ సినిమా గురించి తెలియనివారు లేరు.కేజీఎఫ్ అనగానే అందరికి హీరో యష్.. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పేర్లు గుర్తొస్తుంటాయి. కానీ అందులో కనిపించిన బ్యూటిఫుల్ హీరోయిన్ శ్రీనిధిశెట్టి మాత్రం సరిగ్గా గుర్తు లేదని అంటున్నారు. ఎందుకంటే కేజీఎఫ్ అనేది దేశవ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదలై పాన్ ఇండియా ఫేమ్ అందుకుంది. అలాగే హీరో యష్ తో పాటు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కు కూడా కేజీఎఫ్ ఫేమ్ తీసుకొచ్చింది. కానీ శ్రీనిధి గురించి అసలు ఊసే లేకుండా పోయింది. కేజీఎఫ్ సినిమాలో హీరో లవర్ క్యారెక్టర్ రీనా పాత్రలో కనిపించిన శ్రీనిధి.. బేసిగ్గా ఇండియన్ మోడల్ అనే సంగతి తెలిసిందే. అయితే సినిమా 200కోట్లకు పైగా వసూల్ చేసింది. కానీ హీరోయిన్ రెమ్యూనరేషన్ మాత్రం పదిహేను లక్షలే అని టాక్. అలాంటి పాన్ ఇండియా సినిమాకు 15లక్షలు రెమ్యూనరేషన్ అంటే సందేహపడుతున్నారు నేటిజన్లు.అయితే కేజీఎఫ్ సినిమా అంత భారీ హిట్ అయినప్పటికీ శ్రీనిధి విషయంలో అవకాశాలు తేవడంలో పెద్దగా గుర్తింపు తీసుకురాలేదు. మాములుగా సినిమాల్లో హీరోయిన్స్.. అంటే కథలో హీరో తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగి ఉంటుంది. కానీ శ్రీనిధి విషయంలో ఉల్టా జరిగింది. హీరోయిన్ పొందాల్సిన గుర్తింపు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పొందాడు. మాములుగా ఆర్ఆర్ఆర్ సినిమాలో అలియా భట్.. రాధేశ్యామ్ సినిమాలో పూజాహెగ్డే స్పెషల్ కాబోతున్నారు. మరి కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి మాత్రం సినిమా హిట్ అయినా హైలైట్ కాలేదు. అలాగే కేజీఎఫ్ 2 విషయంలో ఆమె పేరు పెద్దగా వినిపించడం లేదు. అలాగే శ్రీనిధి కేవలం కేజీఎఫ్ కాకుండా కోబ్రా సినిమా ఒకటే చేస్తోంది.

# ఫ్యామిలీతో కలిసి తన అభిమానిని సర్ప్రైజ్ చేసిన బెల్లంకొండ..!

''అల్లుడు శీను'' సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. వరుస సినిమాలతో మాస్ ఆడియన్స్ కి దగ్గరయ్యాడు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్న సాయి శ్రీనివాస్.. తాజాగా తన అభిమానికి జీవితం కాలం గుర్తుండిపోయే జ్ఞాపకాన్ని అందించారు. ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ ప్రాంతానికి చెందిన ఓ అభిమాని కొత్త ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తన ఫేవరేట్ హీరో బెల్లంకొండను గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆహ్వానించాడు.సాధారణంగా అభిమానులు తమ ఇంట్లో జరిగే వివాహ వేడుకలకు శుభకార్యాలకు ఇన్వైట్ చేస్తూ ఉంటారు. కాకపోతే హీరోల బిజీ షెడ్యూల్ కారణంగా తమ ఆహ్వానాలను గౌరవించి వస్తారని వారు ఆశించరు. కానీ ఇప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన ఫ్యాన్ ఆహ్వానం మేరకు కరోనా సమయంలో హైదరాబాద్ నుండి కర్నూలుకు వెళ్లి విషెస్ తెలియజేసి అతన్ని ఆశ్చర్యపరిచాడు. యువ హీరో ఒక్కడే కాకుండా తన వెంట తల్లిదండ్రులు బెల్లంకొండ సురేష్ - పద్మ.. తమ్ముడు సాయి గణేష్ లను కూడా తీసుకెళ్లి తన అభిమానికి లైఫ్ లాంగ్ మెమొరీని మిగిల్చారు. ఈ సందర్భంగా బెల్లంకొండ అతనికి కొన్ని కానుకలు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది.ఇదిలావుండగా డబ్బింగ్ సినిమాలతో నార్త్ లో ఫుల్ క్రేజ్ ఏర్పరచుకున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ''ఛత్రపతి'' రీమేక్ తో బాలీవుడ్ లో అడుగుపెడుతున్నాడు. వి.వి.వినాయక్ దర్శకత్వం వహించే ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ పతాకంపై జయంతి లాల్ గడ భారీ స్కేల్ నిర్మిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం లాక్ డౌన్ సడలించడంతో హైదరాబాద్ లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభించాలని చూస్తున్నారు.







EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190